# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 11 నవంబర్ 2023


## మాలపాడు గ్రామంలో వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమం




**ఎర్రగుంట్ల నవంబర్ 10, ప్రభాతవార్త**

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చారని, జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ ఎం సుధీర్ రెడ్డి తెలిపారు. ఎర్రగుంట్ల మండలం మాలెపాడు గ్రామంలో శుక్రవారం జరిగిన వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల జగ నన్న పాలనలో ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేర్చామని ఇంత వరకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధి దిశగా సీఎం జగన్మోహన్ రెడ్డి తీసుకెళ్లారని, ఇంటి వద్దకే రేషన్ బియ్యం, గ్రామ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ల ద్వారా ప్రజల వద్దకే పథకాలను నేరుగా అందించారని, ప్రజల వద్దకే పాలన అంటే ఏమిటో చేసి చూపించారని ఇందుకోసమే జగన్ ఏపీకి అవసరమని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య, మండల ఉపాధ్యక్షులు పొన్నా శీను, పార్టీ జిల్లా కార్యదర్శి మేకల భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఘన వీడ్కోలు



**పులివెందుల నవంబర్ 11, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రెండు రోజుల జిల్లా పర్యటనను ముగించుకుని తిరిగి గన్నవరం వెళ్లేందుకు ఇడుపులపాయ హెలిప్యాడ్ నుండి హెలికాప్టర్లో 2.05 గంటల కు కడప విమా నాశ్రయానికి బయలుదేరి వెళ్లారు. ఆయనకు శుక్రవారం ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. శుక్రవారం రెండవ రోజు ఆర్కే వ్యాలీ పోలిస్ స్టేషన్, వేముల మండలం ప్రజా ప్రతినిధుల సమావేశం ముగించుకొని మధ్యాహ్నం ఇడుపులపాయ హెలిప్యాడ్ 1.50 గంటలకు చేరుకొని మధ్యాహ్నం 2.05 గంటలకు కడప విమానాశ్రయానికి బయలు దేరి వెళ్లారు. లరాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు ఆదిమూలపు సురేష కడప విమానాశ్రయం కు వెళ్లారు.ఈ సందర్భంగా.. ఇడుపుల పాయ హెలిప్యాడ్ వద్ద యం.పి. వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే లు ఎస్. రఘురామి రెడ్డి, సుధీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, శిక్షణ కలెక్టర్ మౌర్య భారత్ ద్వాజ, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ మదీన దస్తగిరి, నాయకులు, తదితరులు ముఖ్యమంత్రికి ఘనంగా వీడ్కోలు పలికారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సీఎం జగన్

### – మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**రాయచోటి రూరల్, నవంబరు 10, ప్రభాతవార్త:**

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సీఎం జగన్ అని వైఎస్ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. తంబళ్లపల్లె నియోజకవ ర్గంలోని పీటీఎంలో జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మె ల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్, జ్యోతిరావు పూలే ఎస్సీ, ఎస్టీ, బీసీ నేతల కలలు సాకం చేస్తూ ఆయన ఆశ యాలకు అనుగుణంగా జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను ఆర్థికంగా సామా జికంగా రాజకీయంగా ఆదుకునేందుకు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. వైసీపీ చేపట్టిన సామాజిక సాధి. కార బస్సు యాత్ర జైత్రయాత్రలా కొనసాగుతోందన్నారు.



# ముఖ్యమంత్రిగా మీముందు నిలిచాను

### మీరందించిన మనోధైర్యంతోనే

### - పులివెందుల అభివృద్ధికి పాటుపడుతున్న అందరికీ ధన్యవాదాలు

### - వేముల మండల ప్రజాప్రతినిధుల సమావేశంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, హాజరైన వేముల మండల ప్రజాప్రతినిధులు, నాయకులు.

**వేంపల్లె, నవంబర్ 10, ప్రభాతవార్త**

దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చనిపోయాక, మీరంతా అందించిన ప్రోత్సాహం, సహకారం, మనో ధైర్యంతో ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీ ముందు నిలిచి మీ అందరి మేలు కోసం పాటుపడుతున్నానని సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిఅన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా జిల్లాకు వచ్చిన ఆయన శుక్రవారం ఇడుపులపాయలో పోలీసుస్టేషన్‌ను ప్రారంభించారు. అనంతరం నెమళ్ల పార్కు సమీపంలోని ప్రేయర్‌హాల్‌లో వేముల మండల ప్రజాప్రతినిధులు, నాయకు లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం అలుపెరగకుండా శ్రమిస్తున్న వేముల మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులకు, ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సహకారం అందిస్తున్న ప్రజలకు సీఎం ధన్యవాదాలు తెలిపారు. సొంత నియోజకవర్గ ప్రజలపై ఉన్న మమకారం, స్థానిక బంధువులు, స్నేహితులు, సన్నిహితులను ఒకేరోజు కలిసిన ఆనందంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియోజకవర్గ నాయకులను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. పాడా అభివృద్ధి పనుల పురోగతిపై రాష్ట్ర ముఖ్యమంత్రికి కలెక్టరు వి.విజయ్‌రామాజు క్లుప్తంగా వివరించారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అభివృద్ధి పనుల పురోగతిపై ఓఎస్డీ అనీల్ కుమార్ రెడ్డి వివరించారు. మండలాభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై పలువురు నాయకులు సలహాలు ఇవ్వగా, పలువురు వినతులు ఇచ్చారు. నాలుగున్నరేళ్ల కాలంలో వేముల మండల పరిధిలోని రోడ్లు, డ్రైనేజీల పనులు పూర్తయ్యాయని, నల్లచెరువు పల్లె దగ్గర బ్రిడ్జి పనులు త్వరితగతిన జరుగుతున్నాయని తెలిపారు. పెర్నపాడు దగ్గర వేర్‌హౌస్, ఐటీఐ, జూనియర్ కాలేజీలు నూతనంగా నిర్మించడం జరిగిందని ఆనందం వ్యక్తం చేశారు. వేములలోని తిరునాలగుట్ట బాగా అభివృద్ధి చెందిందని, 9 సచివాలయాలకు గాను 5 సచివాలయాలు పూర్తయ్యాయని, మిగతా అభివృద్ధి దశలో ఉన్నాయని తెలిపరారు. పీబీసీ కాలువలో మొక్కలు పెరిగాయని, డిస్ట్రిబ్యూటరీలను క్లీన్ చేయించాలని, సిమెంటు లైన్ నిర్మించాలని కోరారు. నల్లచెరువు పల్లె గ్రామం పరిధిలో 1600 ఎకరాలు ఉన్నాయని, అవి పైతట్టు ప్రాంతంలో ఉండడం వలన నీరు అందడం లేదని, లిఫ్ట్ చేయించాలని కోరారు. మండలంలో 76సంపులలో ఐదుశాతం పూర్తయ్యాయని, మొత్తం అభివృద్ధి చేస్తే 15వేల ఎకరాలను సాగునీటిని అనుకూలంగా ఉంటుందన్నారు. పెండ్లూరు చెరువుకు కుడి, ఎడమ కాలువను ఏర్పాటు చేస్తే 1100 ఎకరాలు ఆయ కట్టు కిందకు వస్తాయని కోరారు. గాలేరు-నగరి కాలువ నుండి నారేపల్లె చెరువుకు నీటిని లిఫ్ట్ చేస్తే మరికొన్ని ఎకరాలు సాగు చేయవచ్చని తెలిపారు. వేముల సమీ పంలో మినరల్స్ ఎక్కువగా ఉన్నాయని, బైరటీస్, లైమ్‌స్టోన్ వంటి ఖనిజాలకు సంబంధించి ఫ్యాక్టరీలు ఏర్పాటు చేస్తే స్థానికంగా ఉపాధి లభిస్తుందని కోరారు. పత్తికి సీజనల్ క్రాప్ ఇన్సూరెన్సు వర్తింప చేయాలని, రబీలో మినుములు, పెసర రైతులకు రాయితీలు కల్పించాలని కోరారు. ఇందుకు ముఖ్య మంత్రి స్పందిస్తూ గత ప్రభుత్వ హయాంలో రైతుల ఇన్‌పుట్ సబ్సిడీ ఇన్సూ రెన్సుపై అతి తక్కువ ఖర్చు చేశారని, ఈ నాలుగున్నరేళ్లలో రూ.7800కోట్లు ఖర్చు చేస్తామని తెలిపారు. వేముల పరిసర ప్రాంత గ్రామాల్లో గ్రామస్థులకు, రైతులకు ఎదురయ్యే సమస్యలను పూర్తి వివరాలతో స్వీకరించి అందుకు అధికా రులు చేపట్టే పరిష్కార మార్గాలు, ఫలితాలు బాధితులకు సంతృప్త స్థాయిలో ఉన్నాయో లేదో వారితో నిర్ధారించుకుని ముందుకు సాగాలన్నారు. వారికి అందా ల్సిన పరిహారం కూడా అందించేలా ఈ ప్రక్రియ రానున్న నాలుగు నెలల్లో పూర్తి చేయాలని, ఇరిగేషన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ముఖ్య మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక పాలసీ, ప్రణాళిక ప్రకారం అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, అందుకు అన్నివర్గాల ప్రజల సమ్మతి, సహకారం ఎంతో అవసరం అన్నారు. గ్రామ లోగిళ్లలోనే గ్రామ సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలు సంక్షేమ పథకాలను సంతృప్తికరంగా ప్రజలకు అందివ్వడం జరుగుతుందన్నారు. వ్యవస్థ సక్రమంగా నడవాలంటే ఎక్కడా వివక్షకు తావివ్వ కూడదని సూచించారు. పరిపాలన పారదర్శకంగా సాగినప్పుడే ప్రజా వ్యవస్థ పటిష్టంగా సాగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా అవినీతికి, అశ్రిత పక్షపాతానికి ఎలాంటి తావులేకుండా, కుల, మత, వర్గ ప్రాంతా లకు అతీ తంగా అత్యంత పారదర్శకంగా, అలుపెరగకుండా శ్రమిస్తున్న వైఎస్ ఆర్‌సీపీ నాయకులకు, అధికారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో చివరిలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈనెల 14 నుండి 20వరకు జరిగే 56వ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్‌ను సీఎం విడుదల చేశారు. సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, జిల్లా ఇన్ ఛార్జి మంత్రి ఆదిమూలపుసురేష్, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ధనుంజయరెడ్డి, ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టరు వి.విజయ్‌రామరాజు, జేసీ గణేష్‌కుమార్, అసిస్టెంట్ కలెక్టరు భరద్వాజ్, పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, జడ్పీటీసీ కోగటం బయపురెడ్డి, వేముల మండల ఇన్ ఛార్జి సాంబశివారెడ్డి, వేముల మాజీ మండల ఉపాధ్యక్షుడు లింగాల రామలింగారెడ్డి, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ లింగాల ఉషారాణి, పొల్యూషన్ బోర్డు ఛైర్మన్ శివప్రసాద్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు మోరంరెడ్డి రాజారెడ్డి, పాల్గొన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కొరముట్ల



**పుల్లంపేట, నవంబరు 10 ప్రభాతవార్త**

పుల్లంపేట మండలం కోనెయ్యగారిపల్లె, రామసముద్రం గ్రామ పంచాయతిల్లో గడప గడపకు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి పార్టీకి సంబం ధించిన ప్రభుత్వం చేస్తున్న వివిధ పథకాలను ప్రజలకు వాటివల్ల కలిగిన ఉపయోగాలను, ప్రతిఫలాల గురించి తెలియ జెప్పారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన గడప గడపకు కార్య క్రమం రెండు పంచాయతిల్లోని దళితవాడలతో సహా మొత్తం అన్ని గ్రామాల్లో గడప గడపకు వెళ్లి ప్రజలతో మమేకమై మాట్లాడం జరిగింది. ఈ సందర్భంగా కోనెయ్యగారిపల్లెలో మాజీ విఆర్ఒ, గ్రామ పెద్ద అయిన నాగా పుల్లారెడ్డితో మాట్లాడి ఆయన ఆరోగ్య స్థితిగతుల నుంచి వాకబు చేశారు. కోనెయ్య గారిపల్లె సర్పంచ్ నాగా పిచ్చిరెడ్డి, అనంతయ్యగారిపల్లె కుమార్‌రెడ్డి, దళవాయిపల్లె ఎర్రబాపు మల్లికార్జునరెడ్డి ఎమ్మెల్యే వెంట ఉండి ఇంటింటికి తిరగడం విశేషం. ఎమ్మెల్యే వెంట వైఎస్ఆర్ సిపి నాయకులు, మండల అధికారులు తహశిల్దారు కుమార్, ఎంపిడిఒ రఘు, అంగన్వాడి సూపర్‌వైజర్ మణెమ్మ, వైద్యాధికారి శేఖర్, ఇంకా పలుశాఖలకు చెందిన అధికారులు, విఆర్ఒలు, ఆర్ఐ ఉన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే...

**మైదుకూరు నవంబర్ 10, ప్రభాతవార్త**

మైదుకూరు మండలం తిప్పిరెడ్డి పల్లి, ఆదిరెడ్డిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి, సర్పంచ్ బండి నాగేంద్ర ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్‌లో జగన్ యే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్య క్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రఘురామిరెడ్డి మాట్లాడుతూ పంచాయతీకి సంబంధించి పలుఅభివృద్ధి పథకాల ద్వారా, దాదాపు 28 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని, గతంలో ఏ ముఖ్యమంత్రి చేయన అభివృద్ధి పనులు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్నారని, ఆయన వివరించారు కార్యక్రమంలో మైదుకూరు మండల కన్వీనర్ బండి నాగేంద్ర ప్రసాద్, ఎంపీపీ రఘురామిరెడ్డి, జడ్పీటీసీ సుబ్బారెడ్డి, సిండికేట్ బ్యాంకు చైర్మన్ సుధాకర్ రెడ్డి, మండలం పార్టీ అధ్యక్షులు నరసిం హారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపి డీఓ ఎంపీటీసీ నర సింహా రేషన్ డీలర్‌లు, పార్టీ నాయకులు గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.



### సీఎం చేసిన సంక్షేమాభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లడమే

# బస్సుయాత్ర ప్రధాన లక్ష్యంగా




**పెద్దతిప్పసముద్రం, నవంబరు 10, ప్రభాతవార్త**

తంబళ్లపల్లె నియోజకవర్గంలోని మండల కేంద్రమైన పీటీఎంలోని స్థానిక కింగ్ ప్యాలెస్ మండపంలో శుక్రవారం వైసీపీ రాష్ట్ర మంత్రులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక సాధికార బస్సుయాత్రను ప్రవేశపెట్టారని 60 రోజుల పాటు మొత్తం 75 నియోజకవర్గాల్లో బస్సు యాత్ర కొనసాగుతుందని సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు జరిగిన ప్రయోజనాలు వారి సంక్షేమ పథకాల గురించి తెలియజేయడానికి నేడు ఈ సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమం చేపట్టామన్నారు. గతంలో ఏ సీఎం ఇలాంటి కార్యక్రమం చేపట్టలేదని మొట్ట మొదటి సారిగా రాష్ట్ర సీఎం జగన్ అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన రాష్ట్ర మంత్రు లు ఇక్కడకు వచ్చామని ప్రతి ఒక్క వర్గానికి న్యాయం చేయాలంటూ ఒక ధ్యేయం తో సీఎం పరిపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే ద్వారక నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పీటీఎంలో బస్సు యాత్రకు మంచి స్పందన వచ్చిందన్నారు. పీటీఎం గ్రామంలో బస్టాండు వద్ద రాష్ట్ర మంత్రులు బస్సు యాత్ర చేస్తూ డా.బిఆర్ అంబేద్కర్, శ్రీకృష్ణదేవరాయల విగ్రహాలకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మెరుగు నాగార్జున, ఎమ్మెల్సీ లు రామ సుబ్బారెడ్డి, రవి, ఎమ్మెల్యేలు పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, హాఫీస్ ఖాన్, ఎంపీపీ జి.మహ్మద్, జడ్పీటీసీ ఉంగరాల శివన్న, మండల కన్వీనర్ గణపతిరెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు స్థానిక సర్పంచ్ తమక శంకర్, అనిత చక్రవర్తి, వైస్ ఎంపీ పీలు శోభాశంకర్, పప్పు కృష్ణవేణి, రాజారెడ్డి, స్థానిక ఎంపీటీసీ కార్యం చంద్ర, సర్పంచులు సుబ్బిరెడ్డి, నాగరత్న, భాస్కర్‌నాయుడు, శ్రీదేవి, రామకృష్ణ, జక్కల రామాంజులు, పూల గిరీష్, శ్రీరాంరెడ్డి, రహమతుల్లా, ఉప సర్పంచ్‌లు మధు కర్‌రెడ్డి, ఆసీఫ్, మధుకర్‌రెడ్డి, వాటర్‌షెడ్ ఛైర్మన్లు రఘునాథరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మాజీ సర్పంచులు రియాసత్ అలీఖాన్, మల్లెల వెంకట, సింగల్ విండో సుబ్రమణ్యంరెడ్డి, కోఆప్షన్ ఖాదర్‌వల్లీ, ఎంపీటీసీలు కేశవ, గొర్ల శ్రీనివాసులురెడ్డి, పద్మావతి, ఆనంద్‌రెడ్డి, ఉత్తన్న, సయ్యద్ బాషా, వైసీపీ నాయకులు సాదిక్ బాషా, చెట్లోల్‌పల్లి వెంకటరెడ్డి, ఉమాశంకర్‌రెడ్డి, ఫొటోగ్రాఫర్ సికందర్, వెంకటేష్, మహబూబ్ బాషా, దండు శ్రీనివాసులు, సద్దాం పాల్గొన్నారు.


## -: లోపలి పేజీల్లో :-

**టిడిపిలోనే బీసీల రాజకీయ ఎదుగుదల**
మాజీ మంత్రి నిమ్మల కృష్ణప్ప
2లో

**డాక్టర్ ఎంవిఆర్ ఆర్టీపీపీగా మార్చడం హర్షణీయం**
ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ రాణి
2లో

**ముఖ్యమంత్రి జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం**
ఎమ్మెల్యే రఘురామిరెడ్డి
2లో

**రాష్ట్రస్థాయి పోటీలకు అట్లూరు విద్యార్థులు**
2లో


# మత్తు పదార్థాలను పూర్తిగా నియంత్రించాలి

### జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ గిరీష



**రాయచోటి, నవంబరు 10, ప్రభాతవార్త**

జిల్లాలో మత్తు పదార్థాలను పూర్తిగా నియంత్రించాలని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్పీ కృష్ణారావుతో కలిసి మత్తు పదార్థాల నియం త్రణపై జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం కలెక్టరు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరీష పీఎస్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు సంబంధించిన కమిటీలు చురుగ్గా పని చేయాలన్నారు. ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల గ్రామాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల నివారణపై పూర్తి అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. ఎక్కడైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్నట్లు తెలిస్తే సమా చారం ఇవ్వాలన్నారు. 14500 టోల్‌ఫ్రీ నంబరును సంప్ర దించవచ్చన్నారు. కార్యక్రమంలో జేసీ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, రాయచోటి, మదనపల్లె, రాజంపేట ఆర్డీవోలు రంగస్వామి, మురళీ, రామకృష్ణారెడ్డి, డీఈవో పురుషోత్తం అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు

### రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి రమేష్‌కుమార్‌రెడ్డి

**రాయచోటి, నవంబరు 10, ప్రభాతవార్త**



తెదేపా నాయకులపైన, కార్యకర్తలపైన వైసీపీ ప్రభుత్వం బనాయిస్తున్న అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదని రాయచోటి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా తెదేపా నాయకులపైన అనేక అక్రమ కేసులు బనాయించి టీడీపీ కేడర్‌ను దెబ్బతీయాలని అనేక ప్రయత్నాలు చేస్తోందన్నారు. వైసీపీ పెట్టే అక్రమ కేసులకు ఇక్కడ భయపడేవారు ఎవరూ లేరన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం సాగిస్తున్న అవినీతి, అరాచకాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతా రన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్‌ఛార్జి అస్సాం బాషా, రాజంపేట పార్లమెంటరీ నాయకులు రమ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఆత్మహత్య

**రాయచోటి, నవంబరు 10, ప్రభాతవార్త:**



రాయచోటి పట్టణం డీసీ బీఆర్ కార్యాలయంలో కాని స్టేబుల్ రవి ఆత్మహత్య చేసు కున్నట్లు తెలిసింది. 2009 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ రవి గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సమాచారం. తీవ్ర మనస్తా పానికి గురై డీసీబీఆర్ కార్యాలయంలో మెడకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. కడప జిల్లా పోరుమామిళ్లకు చెందిన రవి కొంత కాలంగా అన్నమయ్య జిల్లాలో పని చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసు పత్రికి తరలించి జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సామాజిక పురోగతికి సోపానాలు గ్రంథాలయాలు

### – ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి

**సంబేపల్లె, నవంబరు 10, ప్రభాతవార్త:**



జీవన వికాసానికి సామాజిక పురోగతికి సోపానాలు గ్రంథాలయాలని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టరును ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు, విజ్ఞాన బాండాగారాలన్నారు. యువకులు, విద్యావంతులు, విద్యార్థులు అందుబాటులో ఉన్న గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పాఠశాల గణిత ఉపాధ్యాయులు రెడ్డయ్యరెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు వెంకటరామరాజు పాల్గొన్నారు.

## టీడీపీలోనే బీసీల రాజకీయ ఎదుగుదల

### - టీడీపీ మాజీ మంత్రి నిమ్మల కృష్ణప్ప



కడప వైద్యవిభాగం, నవంబరు 10, ప్రభాతవార్త

రాష్ట్ర జనాభాలో 55శాతం ఉన్న ఓబీసీల ఓట్లతో గద్దెనెక్కిన వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు తీరని అన్యాయం చేశాడని తెదేపా మాజీ మంత్రి న్మిల కృష్ణప్ప తీవ్ర స్థాయిలో ఆరోపించారు. నగరంలోని కింగ్స్ ఫంక్షన్ హాలులో టీడీపీ బీసీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం బీసీలకు ప్రభుత్వం నమ్మక ద్రోహం పై బీసీ కుల సంఘాలు, అఖిలపక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశంలో నిమ్మల కృష్ణప్ప మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి బీసీ కులాలను ఉద్ధరించినట్లు కులానికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క పైసా ఇవ్వలేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా తెస్తానన్న జగన్ వైకాపా ఎంపీలను గెలిపిస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఏది అని ఆయన ప్రశ్నించారు. టీడీపీ పాలనలో 9 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు ఇచ్చి బీసీల ఆర్థిక ఎదుగుదలకు ప్రోత్సహించామన్నారు. ఎన్టీ రామారావు బీసీల రాజకీయ ఎదుగుదలకు అవకాశం ఇచ్చారని చంద్రబాబు ఇదే కోవలో బీసీల రాజకీయ ఎదుగుదలకు అవకాశాలు కల్పించారని బీసీలు ఐక్యతతో టీడీపీని గెలిపించి రాజకీయంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 2019 పాలిచ్చే ఆవును కాదని తన్నే దున్నను తెచ్చుకున్నామని వైకాపా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక తీరుపై ఆయన చమత్కరించారు. టీటీడీ మాజీ ఛైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ బీసీల పార్టీ తెదేపా అని బీసీ నాయకులను ఎన్నికల్లో బీసీలు ఐక్యతతో గెలిపించుకుంటేనే రాజకీయంగా ఎదుగుదల ఉంటుందన్నారు. జనసేన ఇన్‌ఛార్జి సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలను ఓటు బ్యాంకుగా రాజకీయ పార్టీలు వాడుకుంటున్నారన్నారు. తెదేపా ప్రభుత్వంలోనే బీసీలకు న్యాయం జరిగిందన్నారు. జగన్ ఎన్నికల్లో గెలిచి రాష్ట్రాన్ని అదోగతిపాలు చేశారని మండిపడ్డారు. టీడీపీ రాష్ట్ర నాయకులు గోవర్ధన్, హరిప్రసాద్ మాట్లాడుతూ బీసీల సంక్షేమం కోసం పాటుపడింది ఒక్క తెదేపా అని బీసీలు రాజయీంగా ఎదిగి మంచి పదవులు పొందారని తెలిపారు. లోక్‌సత్తా పార్టీ దేవర శ్రీకృష్ణ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నారని తీవ్రంగా విమర్శించారు. కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల నేతల అరెస్టు సమంజసం కాదు

కడప వైద్యవిభాగం, నవంబరు 10, ప్రభాతవార్త:



రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కడప జిల్లా పర్యటన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రజా సంఘాల నేతలను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌లో నిర్బంధించడం సమంజసం కాదని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆర్టీఐ చైర్మన్ కోటపాటి లక్ష్మయ్య మాట్లాడుతూ సీఎం పర్యటన నేపథ్యంలో ముందస్తు అరెస్టులు చేయడం దుర్మార్గమన్నారు. సీఎం ఇబ్బందులు పడుతున్న ప్రజల కష్టాలు తెలుసు కోకుండా తప్పించుకొని తిరుగుతున్నాడన్నారు. రైతు అనుకూల ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ ఆధరణలో మాత్రం రైతాంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆర్టీఐ వైస్ ఛైర్మన్ అమీర్ బాషా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంది మండలం విజయ శీనుల్ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకులు వినయ్, రాజు పాల్గొన్నారు.

## వెటర్నరీ అటెండర్ లీలావతమ్మ గుండెపోటుతో మృతి

కడప వైద్యవిభాగం, నవంబరు 9, ప్రభాతవార్త



కడప నగరానికి చెందిన ఊటుకూరు వెటర్నరీ డిపార్ట్‌మెంట్ అటెండర్‌గా పని చేస్తున్న లీలావతమ్మ (60) గురువారం గుండె పోటుతో హఠాన్మరణం చెందారు. ఆమె కడప జెడ్పీ కార్యాలయంలో వల్లూరు, రామాపురంలో అదే శాఖలో పనిచేశారు. ప్రస్తుతం ఊటుకూరు డీడీ కార్యాలయంలో పని చేస్తున్నారు. ఆమెకు కుమారుడు భాస్కర్ తెలిపారు.

## పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బత్తుల పవన్ కుమార్

కడప కార్పొరేషన్, నవంబరు 10, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా పెద్దపల్లి నియోజకవర్గ బీజేపీ ఇన్‌ఛార్జి బత్తుల పవన్‌కుమార్‌ను నియమించారు. ఈ సందర్భంగా శుక్రవారం కడపలో పవన్‌కుమార్ మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తానని పేర్కొన్నారు. కడప జిల్లా బీజేపీ అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## నా సమస్యను పరిష్కరించి నాకు న్యాయం చేయండి

### - బాధితుడు కాలా వీరబ్రహ్మం

కడప వైద్యవిభాగం, నవంబరు 10, ప్రభాతవార్త



నా భూమిని సర్వే చేయించి నాకు సర్వే రిపోర్టు ఇవ్వాలని తనకు న్యాయం చేయాలని కాలవీరబ్రహ్మం కలెక్టరును కోరారు. ఆయన తెలిపిన కథనం మేరకు కడప జిల్లా ఖాజీపేట మండలం అప్పనపల్లి పంచాయతీ రంగాపురం గ్రామానికి చెందిన కాల వీంబ్రహ్మంకు పత్తూరు రెవెన్యూ పొలంలో 1142/1 సర్వే నంబరులో 40 సెంట్లు విస్తీర్ణం స్థలం ఉంది. చలానా కట్టి సర్వే చేయమని ఆరు నెలలు పూర్తయినా కూడా సర్వే చేయించకుండా ఇబ్బంది పెడుతున్నారు. స్పందనలో మూడుసార్లు పిటీషన్ పెట్టినప్పటికీ స్పందన పిటీషన్ క్లోజ్ చేయడమే తప్ప తన సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే చేసి విస్తీర్ణం చూపమంటే తనపైనే రిటర్ను కంప్లైంట్ పెట్టి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని తనను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. కలెక్టరు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## గురుస్వామిని పరామర్శించిన జనసేన నాయకుడు ముకరం చాంద్



ఒంటిమిట్ట నవంబర్10 ప్రభాతవార్త:

మండల పురోహితుడు,రామాలయం ఆస్థాన పురోహితుడు ఏలేశ్వరం గురుస్వామిని జనసేనపార్టీ రాజంపేట పార్లమెంట్అధ్యక్షుడు సయ్యద్ ముకరం చాంద్ పరామర్శించారు. గురుస్వామి ఆనారోగ్యంతో బాధపడుతు మెరుగైన వైద్య సేవలు పొంది ఇంటికి వచ్చారు. శుక్రవారం జనసేన నాయకుడు ముకరం చాంద్ గురుస్వామి ఇంటికి వచ్చి పరామర్శించారు.తొందరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ప్రజా సేవ చేయలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు . వీరి కుటుంబానికి జనసేన పార్టీ ఎప్పటికి తోడుగా వుంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మదుమూర్తి, పలుకూరి శంకర్, గోపాల్, సన్న పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం



బ్రహ్మంగారిమఠం నవంబర్ 10, ప్రభాతవార్త

గత ఎన్నికల్లో ఇచ్చిన ఎన్నో హామీలను గడిచిపోయిన నాలుగు న్నర సంవత్సరాల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసి 99 శాతం మేర హామీలను నెరవేర్చిన వైయస్ జగన్మోహన్ రెడ్డికి సాధ్యమైందని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సచివాలయం 1నందు ఏర్పాటు చేసిన జగనే మా నమ్మకం కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ పది రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమంలో ప్రతి గ్రామంలో 50కుటుంబాలకు సంబంధించి ఒక వాలంటీర్ రోజుకు పది కుటుంబాలకు చొప్పున సర్వే నిర్వహిస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ మేరకు నెరవేర్చాయో, జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఎంత మేరకు నెరవేర్చారో, వాలంటీర్ల వద్దవున్న బుక్ లెట్ నందు నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ ప్రభుత్వం ద్వారా నిజంగా లబ్ది పొందిన కార్యక్రమం లక్ష్యమ న్నారు. లబ్ది పొందలేదన్న వారి అభిప్రాయాలు కూడా నమోదు చేయాల్సి ఉంటుంది. దేశంలోనే ఇచ్చిన హామీలను 95 శాతం నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక్కరేనని వారన్నారు. ఐదు రోడ్ల కూడలిలో వైఎస్సార్సీపీ జెండాను ఆవిష్కరించారు, అనంతరం వాలంటీర్లకు జగనే మా నమ్మకం అనే కిట్టును అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఎంపిపి వీరనారాయణరెడ్డి, ఎంపీడీవో వెంగముని రెడ్డి, మండలం వైసిపి అధ్యక్షులు రత్నకుమార్ యాదవ్, సర్పంచులు, ఎంపిటీసీ లు, సచివా లయ కన్వీనర్లు, గృహ సారధులు, సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరిన మార్కెట్ మాజీ చైర్మన్



మైదుకూరు నవంబర్ 10, ప్రభాతవార్త

మైదుకూరు మాజీ మార్కెట్ చైర్మన్ బి.పి సుధాకర్ రెడ్డి, బి.పి శ్రీకాంత్ రెడ్డి వారి అనుచరులు శుక్రవారం టిడిపి పార్టీలో చేరారు. వారిని టీటీడీ మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ బి.పి సుధాకర్ రెడ్డి టిడిపి పార్టీలో 2014 నుండి 2019 వరకు పనిచేశారని తర్వాత కొన్ని కారణాల వల్ల మున్సిపాలిటీ ఎన్నికల్లో వైయస్సార్సీపీలో చేరడం జరిగిందన్నారు. అయినా కూడా సుధాకర్ రెడ్డి పైన వైసీపీ పార్టీ నాయకులు కేసులు పెట్టడం జరిగిందన్నారు. అయినప్పటికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. ఆ పార్టీ నాయకులు పెట్టే ఇబ్బందులు భరించలేక తిరిగి సొంత గుడికి వచ్చారని అన్నారు. నేడు మైదుకూరు మున్సిపాలిటీ లో బిపి సుధాకర్ రెడ్డి, మైదుకూరు రూరల్ ల్లో కొండా భాస్కర్ రెడ్డి వైసీపీ వారి దౌర్జన్యాలు, అరాచకాలు బరాయించలేక ఆ పార్టీ ని వదిలి టిడిపి పార్టీలో చేరారన్నారు. టిడిపి రోజురోజుకు బలోపేతం అవుతుందని ఎలక్షన్లు సమీపించే కొద్దీ వైయస్సార్ పార్టీ నుండి వలసలు భారీగా రావడం ఖాయమని అన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తు పెట్టుకుంటా నని అన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ ఇంటింటికి తిరిగి వైసిపి అసమ్మతినేతలను గుర్తించి మన పార్టీలో చేర్చుకోవలసి నదిగా కోరారు. లీడర్ అనే వ్యక్తి కార్యకర్తలకు ప్రజలకు భయపడుతూ పనిచేయా లని అది వదిలేసి ప్రజలను భయపెట్టి పనిచేయకూడదని అన్నారు. 2014, 2019 సార్వత్రిక ఎన్నికలలో తెలిసో తెలియకో రాజకీయం చేశానని ఇప్పుడు అలాంటి పరిస్థితి రానీయనని అందరినీ కలుపుకొని వెళ్తానని అన్నారు. పవన్ కళ్యాణ్ పార్టీ జనసేన మనకు సపోర్ట్ చేస్తుంది కాబట్టి మనం గెలుపు కోసం కష్టపడవలసినదిగా కోరారు. కేసీ కెనాల్ పైన 350 కోట్లతో రాజోలు వద్ద ఆనకట్ట కట్టితే దాదాపు 90వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్య క్రమం లో మైదుకూరు పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, చాపాడు మండల టిడిపి అధ్యక్షులు అన్నారం సుధాకర్ రెడ్డి, మిల్లు శ్రీను, ధనపాల రవి, పాలమాబు టిడిపి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక నూతన కార్యవర్గం ఎన్నిక



కడప వైద్యవిభాగం, నవంబరు 10, ప్రభాతవార్త

కడప నగరంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం కడప నగరం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఎన్ను కోవడం జరిగింది. నూతన గౌర అధ్యక్షులుగా రామలింగారెడ్డి, అధ్య క్షులుగా ఎల్లారెడ్డి, జనరల్ సెక్రటరీగా రాజేంద్ర, ట్రెజరర్‌గా చెన్నయ్య, వైస్ ప్రెసి డెంట్‌గా సుబ్బారెడ్డి, జాయింట్ సెక్రటరీగా కొండారెడ్డిని ఎన్నుకోవడం జరి గిందని రామలింగారెడ్డి తెలిపారు. జనరల్ సెక్రటరీ రాజేంద్ర ఆధ్వర్యంలో ఈ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్భం గా వారు మీడియాతో మాట్లాడుతూ మా భవన నిర్మాణ కార్మిక సంఘం అసం ఘటిత కార్మికులకు ప్రభుత్వం తరుపున ఏ విధమైన సహాయ సహకారాలు అందడం లేదని మా కార్మికులకు చాలా మందికి పక్కా గృహాలు లేవని తెలి పారు. తమకు అనేక రకాల సమస్యలు పరిష్కరించి తమను ఆదుకోవాలని ప్రభు త్వాన్ని కోరారు. కార్యక్రమంలో ముఖ్య సలహాదారులుగా ఆర్.జయరాంరెడ్డి, డి.రామయ్య, రమణయ్య, మేస్త్రీలు శీను, విశ్వనాథరాజు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు అట్లూరు హైస్కూలు విద్యార్థులు



అట్లూరు నవంబర్ 10, ప్రభాతవార్త

జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వివిధ జిల్లా జట్ల కు స్థానిక అట్లూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి ఐదుగురు విద్యార్థులు ఎంపిక అయ్యారు. గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయి మాల్కంబ్ అన్డర్ 14 సం, జట్టుకు వేణుగోపాల్, 17సం జట్టుకు హరిచరన్ బాలికల అండర్ 17 సం!,జట్టుకు స్వాతి లక్ష్మి, ఈ నెల 19 న నంద్యాల లో జరిగే బేస్ బాల్ అండర్14 సం జట్టుకు కృష్ణ హేమంత్, నెట్బాల్ అండర్ 14 సం,జట్టు కు జస్వంత్ లు ఎంపిక అయ్యారు. పాఠశాల నుండి ఈ ఎంపికల పట్ల ప్రధానోపాధ్యాయులు అశ్వర్థ రెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయులు రమేష్‌యాదవ్ ఉపాధ్యాయ బృందము విద్యాధర్, వెంకట సుబ్బయ్య, శ్రీదేవి, అయ్యవారప్ప, వెంకటేష్, గౌరీశంకర్, చంద్రకళ, ఇందిరా, వెంకట లక్ష్మి, తులసి, బాబు విద్య కమిటీ సభ్యులు హర్షము వ్యక్తం చేశారు.

## మేలు జరిగి ఉంటే సీఎంగా తిరిగి జగన్‌ను గెలిపించండి

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి

ప్రొద్దుటూరు నవంబర్ 10, ప్రభాతవార్త



సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ద్వారా మీ కుటుంబాలకు మేలు జరిగి ఉంటేనే తిరిగి సీఎంగా వైయస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కోరారు శుక్రవారం స్థానిక 11వ వార్డు 12వ సచివాలయ పరిధిలో నిర్వహించిన ఏపీకి జగన్ అన్న ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అన్న కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12వ సచివాలయ పరిధిలోని ప్రజలకు వివిధ పథకాల ద్వారా 19 కోట్లకు పైగా లబ్ది చేకూరిందని తెలిపారు నేరుగా ఖాతాలలో కొంత నగదు జమ కాగా పరోక్షంగా మరికొంత లబ్ది చేకూరిందని తెలిపారు. నాలుగున్నర ఏళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజల ముందుకు వెళ్లి మీ కుటుంబాలకు మేలు జరిగింటేనే ఓటు వేయాలన్న ముఖ్యమంత్రి దేశ చరిత్రలోనే లేరన్నారు. సంక్షేమ పథకాల ద్వారా చేసిన మేలును బహిరంగంగా ప్రదర్శించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు గత చంద్రబాబు పాలనలో ఇచ్చిన వాగ్దానాలన్నీ తుంగలో తొక్కి ప్రజలకు చేసిన మోసాన్ని ఆయన గుర్తు చేశారు. గత 30 సంవత్సరాలుగా ప్రొద్దుటూరులో అభివృద్ధి కుంటుపడిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి 100 కోట్లతో రోడ్లు కాలువలు తదితర మౌలిక వసతులు కల్పించామన్నారు. ఇదే కాకుండా 1000 కోట్లతో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు గత చంద్రబాబు పాలనకు నేటి జగన్ పాలనకు గల వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు తిరిగి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుంటేనే మన భవిష్యత్తుకు భరోసా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం శ్రీరాములు పేట కూడలిలో ఏర్పాటు చేసిన వైసిపి జెండాను ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వైసీపీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మున్సిపల్ కమిషనర్ రమణయ్య వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు మహిళా అధ్యక్షులు కోనేటి సునంద వార్డు ఇన్చార్జి కసిరెడ్డి మహేశ్వర్ రెడ్డి కౌన్సిలర్ కమల్ భాష కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాలలో మెడికల్ క్యాంపు

బ్రహ్మంగారిమఠం నవంబర్ 10, ప్రభాతవార్త



బ్రహ్మంగారిమఠం మండల కేంద్రం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు మల్లేష్, సంపత్ కుమార్ గారి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ క్యాంపు నందు విద్యార్థులకు ఉపాధ్యాయులందరికీ బ్లెడ్ గ్రూప్, హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది. చాలా మంది విద్యార్థులకు గజ్జి తామర ఉన్నట్లు గుర్తించి, తగు మందులను ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనంత పద్మ మూర్తి, హెల్త్‌సూపర్వైజర్ పవన్ కళ్యాణ్, ల్యాబ్ టెక్నీషియన్ రమణ, హెల్త్ అసిస్టెంట్లు మాధవనాయుడు, వెంకటసుబ్బయ్య, ఏఎన్ఎం జోష్న, ఆశవర్కర్లు భారతీ, మల్లేశ్వరి, లలితమ్మ, అటెండర్ సుధీర్ పాల్గొన్నారు.

## ఆర్‌టిపిపిని డాక్టర్ ఎంవిఆర్ ఆర్టీపీపీగా మార్చడంపై హర్షం

ప్రొద్దుటూరుఅర్బన్ నవంబర్ 10, ప్రభాతవార్త



ఆర్టీపిపి పేరు డాక్టర్ ఎంవిఆర్ ఆర్టీపిపిగా మార్చడం ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎంవి రమణారెడ్డి కుటుంబానికి ఆనందకరమని ఆప్కాబ్ ఛైర్మన్ మల్లెల ఝాన్సీ రాణి, ప్రొద్దుటూరు మాజీ ఉపమండలా ధ్యక్షుడు మల్లెల రాజారామ్ రెడ్డి తెలిపారు. ఈ విషయమై శుక్రవారం స్థానిక వారి నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కడప జిల్లాలో ఉన్న రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ పేరును ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే మల్లెల రమణారెడ్డి పేరుతో కలిపి డాక్టర్ ఎంవిఆర్ ఆర్టీపిపిగా నామకరణం చేయడం ఆనందకరమని, ఇందుకు సంబంధించిన జీఓ విడుదల చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి, కృషి చేసిన ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, ఎంపి అవినాష్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాష, ఉమ్మడి కడప జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రామచంద్రయ్య, రమేష్ యాదవ్, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి, సహకరించిన అజయ్ కల్లెం, ధనుంజయ రెడ్డి, తదితరులకు ఎంవిఆర్ కుటుంబ సభ్యుల తరపున ధన్యవాదాలు తెలిపారు రాయలసీమ ప్రాంతం పైన ఎంవిఆర్ కు ఎంత ప్రేమో ఇక్కడి ప్రజలకు తెలుసని గుర్తు చేశారు. రాయలసీమ అభివృద్ధికి, పరిశ్రమల స్థాపనకు ఎంవిఆర్ ఆమరణ నిరాహార దీక్ష, ప్రచార రథంపై తిరుగుతూ పోరాడారని, ఇందుకు గాను అప్పటి ప్రభుత్వం కలమల్ల వద్ద ఆర్టీపిపి ఏర్పాటు చేసిందని వివరించారు. ఆర్టీపిపి ద్వారా ప్రత్యక్షంగా 3500 మందికి, ఫ్లయాష్ బ్రిక్స్ పరిశ్రమలు, ట్రాన్స్పోర్ట్ ద్వారా పరోక్షంగా వందలాది మందికి ఉపాధి లభించిందని తెలిపారు. ప్రస్తుతం ఆర్టీపిపికి ఎంవిఆర్ ఆర్టీపిపిగా నామ కరణం చేయడం రాయలసీమ ప్రజలకు గర్వకారణం అన్నారు.

## రాయలసీమ అభివృద్ధికి ఎంవిఆర్ నిర్మాణాత్మక సూచనలు

### ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

ప్రొద్దుటూరుఅర్బన్, నవంబర్ 10, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు అర్బన్ , నవంబర్ 10 ప్రభాతవార్త : దివంగత నేత డాక్టర్ ఎంవీ రమణారెడ్డి సూచనలను అమలుపరిస్తే రాయలసీమ ప్రాంతం అభివృద్ధి చెందుతుం దని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ పేరును డాక్టర్ ఎంవీఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్ గా పేరు మారుస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమన్నారు. కరువుకు నిలవైన రాయలసీమ ప్రాంత అభివృద్ధి కోసం ఎంవీ రమణారెడ్డి గారు ఎంతో దీక్షతో పని చేశారని ఈ ప్రాంతంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే అభివృద్ధి చెందుతుందని 1985లోనే చెప్పారన్నారు. రాయలసీమలోని సమస్యల పరిష్కారం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసిన గొప్ప వ్యక్తి ఎంవీఆర్ అని కొనియాడారు. నంద్యాల - ఎర్రగుంట్ల రైలు మార్గం ఏర్పాటు కోసం, విభజన సమయంలో రాయలసీమ ప్రాంతం హక్కులు కోల్పోకుండా ఉండాలని కూడా పోరాటాలు చేశారన్నారు. మలి దశ రాయల సీమ ఉద్యమం యువకుల సారథ్యంలో జరగాలని, నాటి రాయలసీమ కన్నీటిగాథను నేటితరానికి తెలియ జేసి, చైతన్య పరచిన మహోన్నత వ్యక్తి ఎంవి రమణారెడ్డి అని కొనియాడారు. ఆయన ఆశయాను అమలుపరిస్తే రాయలసీమ సస్యశ్యామలంగా మారడంతో పాటు ఆర్థిక అభివృద్ధి కూడా సాధిస్తుందన్నారు.

## తన జీతం రూ.5వేలు విరాళంగా ఇచ్చిన వాలంటీర్

పెండ్లిమర్రి, నవంబరు 10, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి సచివాలయంలో చల్లని వాతావరణంతో ఆహ్లాదకరంగా పచ్చని చెట్లతో సచివాలయం ప్రాంగణం కళకళలాడుతూ ప్రజలకు కాస్త నీడనివ్వాలనే ఉద్దేశంతో వాలంటీర్ గాలం పవన్ కుమార్ తన నెల జీతం రూ.5వేలు విరాళం అందజేశారు. పంచాయతీ సెక్రటరీ సుధాకర్‌తో మొక్కలు నాటించారు. వాలంటీర్‌ను పలువురు ప్రశంసించారు.

## కె.తిమ్మాపురంలో ఆర్బీకేలో పంట నమోదు

జమ్మలమడుగు, నవంబరు 10, ప్రభాతవార్త

ముద్దనూరు మండలం కె.తిమ్మాపురం ఆర్బీకేలో ఖరీఫ్-2023 సీజన్‌లో పంట నమోదు చేసుకున్న రైతులకు పంట నమోదు ధ్రువీకరణ పత్రాలను రైతులకు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్బీకే పరిధిలో 290 మంది రైతులకు ధ్రువీకరణ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది ఎం.జ్యోతి, హరికృష్ణ, గ్రామ రైతులు రామకృష్ణారెడ్డి, చిన్న సుబ్బరాయుడు, హరినాథరెడ్డి, గంగాధర తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా చెకుముకి టాలెంట్ టెస్ట్

బద్వేల్ అర్బన్ నవంబర్ 10, ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా జన విజ్ఞాన వేదిక నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహణలో భాగంగా బద్వేల్ బాలుర ఉన్నత పాఠశాల నందు దాదాపు 200 మంది విద్యార్థులు పాల్గొని పరీక్ష రాశారు. అలాగే బద్వేలు, గోపవరం, అట్లూరు, బి. కోడూరు మండలాల్లోని హైస్కూల్లలో 8,9,10 తరగతుల విద్యార్థులు ఈ ప్రతిభా పాటవ పరీక్షలు రాశారని జనవిజ్ఞాన వేదిక గౌరవ సలహాదారు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి ఉపాధ్యక్షులు శివప్రసాద్ లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు జి. వెంకటసుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ ఇలాంటి ప్రతిభా పాటవ పరీక్షల్లో విద్యార్థులు పాల్గొనడం వల్ల వారిలోని అంతర్గతంగా దాగి ఉన్న టాలెంట్ బయట ప్రపంచానికి తెలుస్తుందని అలాగే సైన్స్ ప్రయోజనాలు సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులు ఆలోచిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్మోహన్ బాబు, రామకృష్ణ, రమేష్ రాజా, నరసింహారెడ్డి, తిరుపాలు, జాన్ వెస్లీ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గర్ల్స్ హైస్కూల్ ప్రహరీ చుట్టూ ఉన్న చెట్లను తొలగించాలి

### ఎంఈఓకి వినతిపత్రం ఇచ్చిన ఎస్ఎఫ్ఐ నాయకులు

ఖాజీపేట నవంబర్ 10, ప్రభాతవార్త



మండలంలోని గర్ల్స్ హైస్కూల్ ప్రహరి చుట్టూ ఉన్న చెట్లను తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు రవి వర్మ ఎంఈఓకు వినతిపత్రం ఇచ్చారు అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... పాఠశాల చుట్టూ ఉన్న ప్రహరి గోడ దాటుకొని పాఠశాలలోకి చెట్ల మీద నుండి విషపురుగులు క్లాస్ రూమ్ లోకి వస్తున్నాయని దీంతో విద్యార్థినిలు భయాందోళనతో గురవుతున్నారని వారన్నారు. ప్రహరి చుట్టూ చెట్లు పెరిగినప్పటికీ అధికారులు చూసి చూడనట్లుగా వివరించడం సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా ప్రహరి చుట్టూ ఉన్న పిచ్చి చెట్లను తొలగించి విద్యార్థినిలకు రక్షణ కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిపిపికి డాక్టర్ ఎంవిఆర్ పేరు పెట్టడంపై హర్షం

### ఏపీ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి

ఖాజీపేట నవంబర్ 10, ప్రభాతవార్త



రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టుకు రాయల సీమ ఉద్యమ నేత, కార్మిక నాయకులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎంవీ రమణారెడ్డి పేరు పెట్టడం పై ఆంధ్ర ప్రదేశ్ రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఖాజీపేటలో నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ 1985 వ సంవత్సరంలో 21 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసిన సందర్భంలో అప్పటి ప్రభుత్వం డాక్టర్ ఎం వి ఆర్ చేసిన డిమాండ్లలో భాగంగా ముద్దనూరు సమీపంలో రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేశారని , 210 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తితో ప్రారంభమై,నేడు 1650 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి తో థర్మల్ పవర్ ప్రాజెక్టు నిర్వహిస్తున్నారని చెప్పారు. డాక్టర్ ఎం వి ఆర్ పేరు థర్మల్ పవర్ ప్రాజెక్టుకు పెడుతూ జీవో జారీకి కృషి చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలకు ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ద్వారా కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు జగన్మోహన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఏపీ రెడ్డి సంఘం రైతు విభాగపు రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లదిమ్ము గారి వెంకటేశ్వర్ రెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు మంచాల రాజారెడ్డి,ఆవుల శ్రీకాంత్ రెడ్డి , సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన వైస్‌ఛాన్సలర్, రిజిస్ట్రార్

వైవీయూ నవంబర్ 10, ప్రభాతవార్త

డిసెంబర్ నెలలో డాక్టర్ వైఎస్ ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వ విద్యాలయం నిర్మాణ పనులకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అంగీకరిం చినట్లు డా. వైఎస్ఆర్ ఏఎఫ్ఏయూ వీసీ ఆచార్య బి. ఆంజనేయప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ. సురేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఇడుపులపాయలో ముఖ్యమంత్రిని ఏఎఫ్ ఏయూ వీసీ, రిజిస్ట్రార్లు కలిసి భూమిపూజ కార్యక్రమం నిర్వహించాలని విన్నవించారు. దీనికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి డిసెంబర్ నెలలో జిల్లా పర్యటనలో భూమిపూజ కార్యక్రమం చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వీసీ, రిజిస్ట్రార్లు మాట్లాడుతూ పెండ్లిమర్రి మండలం గంగనపల్లె గ్రామపంచాయతీ పరిధిలో, వైవీయూ పక్కన 110.36 ఎకరాలను విశ్వవిద్యాలయం నిర్మాణల కోసం ప్రభుత్వం ఇప్పటికే భూమి కేటాయించిందన్నారు. నిర్మాణ పనులకు ముఖ్య మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల వారు ధన్యవాదాలు తెలిపారు. రూ.345 కోట్లతో విశ్వవిద్యాలయ నిర్మాణపనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

## రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు నవంబర్ 10, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పాలక సంఘంలో గత కొన్నేళ్లుగా తీరని సమస్యగా ఉన్న త్రాగు నీటి సమస్యను 14 అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ పరిష్కరించని చరిత్ర టిడిపిది ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం స్థానిక బొల్లవరంలో రోడ్డు మరపత్తు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణ ప్రజలకు త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు తెలుగుదేశం పార్టీ అటకెక్కించిన అమృత్ పథకాన్ని పూర్తిచేసి ప్రజలకు త్రాగునీరు అందించిన ఘనత వైసిపి దే అన్నారు. 2014 నుండి 19 వరకు అధికారంలో ఉన్న టిడిపి అమృత పథకం పూర్తి చేయకపోవడంపై ప్రజ లపై ఉన్న చిత్తశుద్ధి ని ఆయన నిలదీశారు. పూర్తిచేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఉనికి కోసం విమర్శలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు అమృత పథకం పూర్తిచేసి రాగు నీటిని అందించాల్సింది పోయి రోడ్లు పగలగొట్టి తిరిగి వేయడం లేదని ప్రజలకు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శిం చారు పైపులైన్ ఏర్పాటుకు తవ్విన రోడ్లను తిరిగి వేయాలంటే ఇంజనీరింగ్ అధికారుల సూచన మేరకు కొంతకాల పరిమితి ఉంటుందన్న జ్ఞానం లేకుండా టిడిపి విమర్శిస్తుందని విరుచుకుపడ్డారు. రోడ్లను తవ్విన కాలపరిమితి ముగ్యడంతో నేడు మరమ్మత్తు పనులు ప్రారంభించామన్నారు. వైసిపి పై దుష్ప్రచారం చేస్తున్న టిడిపిని నమ్మవద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 25 ఏళ్లు అధికా రంలో ఉన్న వరద పట్టణ అభివృద్ధి ఏం చేశారో స్పష్టం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు కమీషనర్ రమణయ్య వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గోనా ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## అఫ్జల్‌ఖాన్‌కు సన్మానం

కడప కార్పొరేషన్, నవంబరు 10, ప్రభాతవార్త



జిల్లాలోని రాజకీయ నాయకుల్లో ఉత్తమ సేవలందించి వైకాపా రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్‌ను ఘనంగా సన్మానించారు. శుక్రవారం కడప నగరంలో ఖూన్‌క రిస్తా సంస్థ తారీఖ్ అలీ ఆధ్వర్యంలో బ్లడ్ వారియర్ అవార్డు కార్య క్రమాన్ని నిర్వహించారు. అనేక సార్లు బ్లడ్ క్యాంప్‌లను నిర్వహించి ఎంతో మంది రోగులకు రక్తాన్ని అందించిన సంఘ సేవకులు, రాజకీయ నాయకులు కలిసి అఫ్జల్‌ఖాన్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇతర పార్టీ నాయకులు, సంఘ సేవకులు సలావుద్దీన్, మత గురువులు మౌలి సాబ్, డాక్టర్లు పాల్గొన్నారు.

# గురుకులాన్ని భ్రష్టు పట్టించారు..గాడిలో పెట్టండి

– జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అబ్సాలోమ్



**తంబళ్లపల్లె, నవంబరు 10, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను గత ప్రిన్సిపల్ భ్రష్టు పట్టించారని దీన్ని దాడిలో పెట్టాలని గురుకుల ఇన్‌ఛార్జి కృష్ణమూర్తిని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అబ్సాలోమ్ ఆదేశించారు. శుక్రవారం ఆయన గిరిజన గురుకుల పాఠశాలను ఎంఈవో త్యాగరాజుతో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల విద్యాబోధనపై ఆరా తీసి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రిన్సిపల్ తీరుపై ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం, విద్యా బోధనపై నిఘా పెంచి విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరడానికి కృషి చేయాలని ఇన్‌ఛార్జి కృష్ణమూర్తిని ఆదేశించారు. ఆయన వెంట గురుకుల పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు ఉన్నారు.

# బిజెపిలోకి పలువురు చేరిక



**మదనపల్లె, నవంబర్ 10 ప్రభాతవార్త :**

భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ ఆధ్వర్యంలో శుక్రవారం పలువురు పార్టీలో చేరారు. బిజెపి జిల్లా యువజనమోర్చా అధ్యక్షులు పిల్ల స్వామి నాయక్ ఆధ్వర్యంలో పార్టీలో యువజన మోర్చాకు చెందిన పలువురు చేరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలోదేశంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి పలువురు పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల క్రిష్ణమూర్తి, ఎల్లంపల్లిప్రశాంత్, రవికుమార్, నాగరాజు, జెకె.వర్మా, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్ఎంలకు నోటీసులు ఇవ్వడం సమంజసం కాదు

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి



**మదనపల్లె, నవంబర్ 10 ప్రభాతవార్త :**

సచివాలయ ఏఎన్ఎంలకు షోకాజ్ నోటీసులు జారీ చేయడం సమంజసం కాదంటూ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్ల తో మాట్లాడుతూ జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఆరోగ్య కార్యదర్శులకు సుమారు 45మందికి పనితీరు సరిలేదంటూ షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆరోగ్య కార్యదర్శుల సమస్యలు పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని ఆయన కోరారు. 60రోజులుగా జగనన్న సురక్ష పథకంకు సేవలు చేసి విజయవంతానికి కృషి చేసిన ఏఎన్ఎంలను అభినందించాల్సింది పోయి షోకాజ్ నోటీసులు ఇవ్వడం సమంజసం కాదన్నారు. నెట్‌వర్క్ సమస్యల వల్ల ట్యాబ్‌లు సక్రమంగా పనిచేయలేకపోవడం వల్ల వారు అప్‌లోడ్ చేయడానికి ఇబ్బందులు పడ్డారన్నారు. సాంకేతిక సమస్యల కారణంగా ఏఎన్ఎంలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందన్నారు. షోకాజ్ నోటీసులను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# హనుమాన్‌చాలీసా మహాయజ్ఞాన్ని జయప్రదం చేయండి

**బి.కొత్తకోట, నవంబర్ 10 ప్రభాతవార్త :**



బి.కొత్తకట పట్టణం జ్యోతిచౌక్ బస్టాండు ఆవరణంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞాన్ని నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో శ్రీ హనుమ దీక్ష పీఠం జనవరి 21 తరుపతిలోని ఎస్‌వి యూనివర్సిటి అవుట్‌డోర్ స్టేడియంలో తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన భక్తాదులు వారి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇందులో జనపవారిపల్లె నాగరాజుస్వామి, పూజారి కేశవస్వామి, పలక సుబ్బరాయుడు స్వామి, టిటిడి సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీచైతన్య టెక్నోస్కూల్‌లో ముందస్తు దీపావళి సంబరాలు



**మదనపల్లెక్రైం, నవంబర్ 10 ప్రభాతవార్త :**

పట్టణంలోని మల్లికార్జున సర్కిల్‌లో ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో శుక్రవారం ముందస్తు దీపావళి సంబరాలు జరుపుకొన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజిఎం సురేష్ పాల్గొని ముందుగా జ్యోతిప్రజ్వలన గావించారు. అనంతరం ప్రిన్సిపాల్ రాటకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పిల్లలు టపాకాయలు, సుసురువత్తులను కాల్చి సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దీపావళి విశిష్టతపై వివరించి నరకాసుని వధ జరిగినందుకు గానూ నరకచతుర్థశి అన్న పేరుతో ఈ పండగను జరుపుకోవడం ఆనవాయితీగా పేర్కొన్నారు.కార్యక్రమంలో డీన్ అనీల్‌కుమార్, సి.బ్యాచ్ ఇన్‌చార్జ్ వెంకటేష్, ప్రీప్రైమరీ ఇన్‌చార్జ్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సాధికారిక సభకు భారీగా తరలివెళ్లిన వైకాపా శ్రేణులు



**తంబళ్లపల్లె, నవంబరు 10, ప్రభాతవార్త:**

ములకలచెరువులో శుక్రవారం జరిగిన వైకాపా మంత్రుల సాధికారిక సభకు తంబళ్లపల్లె మండలం నుంచి వందలాదిగా వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఉదయం ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి సారథ్యంలో మండలంలోని 11 సచివాలయాల పరిధిలోని 21 పంచాయతీల్లోని మారుమూల గ్రామాల్లో ప్రజలు వైకాపా నాయకులు ఏర్పాటు చేసిన బస్సులు ఏర్పాటు చేయగా అవి చాలకపోవడంతో జీపులు, పలు వాహనాలతో పాటు ద్విచక్ర వాహనాల్లో సైతం తరలివెళ్లారు. సభకు తరలివెళ్లిన కార్యకర్తలు, ప్రజలు, అభిమానులకు స్థానిక వైకాపా నాయకులు భోజన వసతి ఏర్పాటు చేశారు.

# 13న కేధారేశ్వరస్వామి వ్రతం జరుపుకోవాలి

ఆలయ ప్రధాన అర్చకులు విశ్వేశ్వరశర్మ వెల్లడి

**మదనపల్లెక్రైం, నవంబర్ 10 ప్రభాతవార్త :**



పవిత్రమైన కేదారేశ్వరస్వామి వ్రతాన్ని జరుపుకోవాలని మదనపల్లెలో శ్రీ యోగబోగేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వేశ్వరశర్మ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక ప్రెస్‌క్లబ్‌నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ పండుగను ఆదివారం జరుపుకోవాలా, సోమవారం జరుపుకోవాల అన్న సందిగ్దంలో భక్తులు ఉన్నారన్నారు. పంచాంగం ప్రకారం సోమవారం రోజు ఈ పండుగను జరుపుకోవాలని విశ్వేశ్వరస్వామి తెలిపారు. ఈ వ్రతాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వ్రతానికి కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ వ్రతంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

# టపాసుల దుకాణాలకు 42దరఖాస్తులు

**మదనపల్లెక్రైం, నవంబర్ 10 ప్రభాతవార్త :**



మదనపల్లె అగ్నిమాపక కేంద్రం పరిధిలో టపాసుల దుకాణాల ఏర్పాటుకు 42 మంది ధరఖాస్తులు చేసుకొన్నట్లు అగ్నిమాపక అధికారి శివప్ప తెలిపారు. శుక్రవారం విలేకర్లతో శివప్ప మాట్లాడుతూ మిషన్‌కాంపౌండ్‌లో 22 దుకాణాలు, టిప్పుసుల్తాన్ గ్రౌండ్‌లో 8, సిటిఎంలో రెండు, రామసముద్రంలో రెండు, చెంబకూరులో రెండు, అంగళ్ళులో 4 దుకాణాలకు అనుమతి తెలిపినట్లు తెలిపారు. ప్రతి దుకాణంకు రేకులషెడ్, దుకాణానికి దుకాణానికి దూరం మూడుమీటర్లు పాటించాలన్నారు. నీళ్లు, ఇసుక బకెట్లు అందుబాటులో ఉంచుకోవానలి సూచించారు. అనంతరం మిషన్‌కాంపౌండ్, టిప్పుసుల్తాన్ షాపులను తనిఖీ నిర్వహించి తగు సూచనలు అందించారు.

# కొలిజియట్ క్రీడలన్లో జ్ఞానాంబిక విద్యార్థల ప్రతిభ

**మదనపల్లెక్రైం, నవంబర్ 10 ప్రభాతవార్త :**



ఇంటర్ కోలీజియట్ క్రీడలు ఎస్‌వియనివర్శింటి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రీడల్లో మదనపల్లెకు చెందిన శ్రీజ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనపరిచారు. ఎంపిసి విభాగంకు చెందిన రేణుక చెస్‌లో ప్రతిభ కనపరచి బహుమతి పొందింది. హాకీ టోర్నమెంటులో బాలుర విభాగంలో ద్వితీయ స్థానం, బాస్కెట్‌బాల్‌లో బాలికల విభాగంలో ద్వితీయస్థానం దక్కించుకొన్నారు.క్రీడల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను కరస్పాండెంట్ ఆర్.గురుప్రసాద్, ప్రిన్సిపాల్ రమాదేవి, పీడి శరత్‌నాయక్‌లు అభినందించారు.

# గాజాపై యుద్ధంను ఆపండి

**బి.కొత్తకోట, నవంబర్ 10 ప్రభాతవార్త :**



పాలస్తీనాపై ఇజ్రాయిల్ నిర్వహిస్తున్న మారణ కాండకు వ్యతిరేకంగా రాష్ట్ర వామపక్ష పార్టీలు పాలస్తీనాకు సంఘీభావంగా నిరసన కార్యక్రమాలు చేశారు. బి.కొత్తకోటలోని జ్యోతిచౌక్‌లో కొ వ్వుత్తుల తో సిపిఐ నాయకులు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, ఐక్యరాజ్యసమితి కలగచేసుకోవాలని సూచించారు. దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మనోహర్‌రెడ్డి, హస్సేన్‌ఖాన్, తంబయ్యశెట్టి, గంగులప్ప, నారాయణస్వామిలు పాల్గొన్నారు.

# కాలుష్య రహిత దీపావళి - ఆవశ్యకతపై అవగాహన

**పీలేరు, నవంబరు 10 ప్రభాతవార్త:**



స్థానిక కోటపల్లె జడ్పీ హస్కూల్ నందు విద్యార్థులకు శుక్రవారం కాలుష్య రహిత దీపావళి – ఆవశ్యకత అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలగకుండా వెలుగు పండుగ కాలుష్య రహిత దీపావళి జరుపుకోవడం ఎంతైనా అవసరమని డాక్టర్ తెలిపారు. అలాగే రసాయ నాలతో కూడిన బాణాసంచా లాంటివి కాకుండా ప్రియమైన వారితో వెలుగు పండుగ దీపాలు వెలిగించి స్వీట్లు పంచుకోవడం , బహుమతులు ఇవ్వడం చేస్తే మానవాళికి అటు ప్రకతికి మేలు చేసిన వారవుతామన్నారు. పెద్ద పెద్ద శబ్దాలతో పేల్చడం వల్ల బాలింతలు, గర్భిణీస్త్రీలు, వద్దులు, నవజాతి శిశువులు, గుండెజ బ్బులు కలవారు ఒకింత ప్రతికూల ప్రభావం వీరి ఆరోగ్యం పై చూపే అవకాశం ఉందన్నారు. వీరికి కాస్త దూరంగా టపాసులు సంబరాలు జరుపుకోవడం మంచిదన్నారు. టపాసులు కళ్లకు అద్దాలు , మాస్కులు ధరించే జాగ్రత్తలు పాటించాలని, అజాగ్రత్తతో కాలిస్తే గాయాలైనచో నిర్లక్ష్యం వహించకుం డా దగ్గర్లో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత చికిత్సలు పొందాలని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం శివశంకర్, ఉపాధ్యాయ బందం, కొండయ్య, శ్రీనివాసులు, ఏఎన్ఎం భార్గవి ఆశాకార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

# తన అన్నకు మద్దతుగా వెళ్లాడని తన భర్తపై దాడి

– పోలీసులకు ఫిర్యాదు

**కలికిరి, నవంబరు 10, ప్రభాతవార్త:**



తన అన్న గురునాథ్‌కు ఓ కేసులో మద్దతుగా తన భర్త అశోక్‌కుమార్ వెళ్లాడని ఓ వ్యక్తి తనపై, తన భర్తపై విచక్షణారహితంగా దాడి చేసి గాయపరిచాడని వివాహిత భువనేశ్వరి శుక్రవారం ఏఎస్పై మధుసూదనాచారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఏఎస్పై కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కలికిరిలో భువనేశ్వరి తన భర్త అశోక్‌కుమార్‌లు నివాసం ఉంటున్నారు.తన అన్న గురునాథ్‌కు మరో వర్గాల వారికి గొడవలు ఇటీవల జరిగి పోలీసు స్టేషన్‌కు రావడం జరిగింది. ఆ సమయంలో తన అన్న గురునాథ్‌కు మద్దతుగా తన భర్త అయిన అశోక్‌కుమార్ పోలీసు స్టేషన్‌కు వెళ్లడం జరిగింది. దీన్ని మనసులో పెట్టుకున్న కొర్నమిట్టపల్లె గ్రామానికి చెందిన వినోద్‌కుమార్ గురువారం తన భువనేశ్వరి, ఆమె భర్త అశోక్‌కుమార్‌లు కొర్నమిట్టపల్లెకు వెళ్లి తిరిగి ద్విచక్రవాహనంలో వస్తుండగా గ్రామం సమీపంలో కాపు కాచి రాళ్లతో భార్యభర్తలపై విచక్షాణారమితంగా వినోద్‌కుమార్ దాడి చేయడం జరిగింది. వారిని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స చేయించుకొని శుక్రవారం ఏఎస్పై మధుసూదనాచారికి ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో ఏఎస్పై ఎస్పై ఎస్‌కే రహీముల్లా ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి దాడికి పాల్పడ్డ వినోద్‌కుమార్‌పై కేసు నమోదు చేయడం జరిగింది. అనంతరం నిందితుడు వినోద్‌కుమార్‌ను తహసీల్దార్ భాగ్యలత ముందు బైండోవర్ చేయడం జరిగింది. ఈ కేసును ఏఎస్పై దర్యాప్తు చేస్తున్నారు.

# జగనన్న చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

వై ఏపి నీడ్స్ జగన్‌లో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

**రామసముద్రం, నవంబర్ 10 ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నాలగన్నరేళ్ళ పరిపాలనలో జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఆశీర్వదించాలంటూ ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శుక్రవారం రామసముద్రం మండలంలోని వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు జడ్పిటిసి సిహెచ్‌రామచంద్రారెడ్డి, కుసుమకుమారి, వైసిపి సీనియర్ నాయకులు బాస్కర్‌గౌడు, సింగల్‌విండో అధ్యక్షులు కేశవరెడ్డి, వైస్ ఎంపిపి రమణారెడ్డి, మండల కన్వీనర్ నందరెడ్డి, మండల ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి, డిటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగింది. పార్టీలకు అతీతంగా కులమతాలకు అతీతంగా ప్రజలందరికి గడప వద్దకే సంక్షేమ పథకాలు అందించడం మన జగనన్నకే దక్కిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా పార్టీలకు అతీతంగాఅర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేశారన్నారు. ప్రజలకు మంచి చేసి ఉంటేనే మళ్ళీ జగనన్నను ఆశీర్వదించండి అంటూ తెలిపారు. చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి సచివాలయాల్లో డిస్‌ప్లే రూపంలో బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలంలో ప్రధానంగా అభివృద్ధిలో వెనుకబడిన గ్రామాల్లో కోట్లాది రుపాయలతో అభివృద్ధి పనులు చేయడంతో పాటు ప్రజలకు మౌళిక వసతులు కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకులు గెవెన్న, తెట్టు శ్రీనివాసులు, ఆదినారాయణ, సోమశేఖర్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, రాదారెడ్డి, రెడ్డప్ప, రెడ్డివీరేగౌడు, క్రిష్ణప్ప, గృహసారధులు వాలంటీర్లు పాల్గొన్నారు. అదే విధంగా పార్టీ జెండావిష్కరణ ఎమ్మెల్యే నవాజ్‌బాషా, వైసిపి నాయకులచే ఎగురవేశారు. ఎస్ఐ చంద్రశేఖర్ పోలీస్‌బందోబస్తు నిర్వహించారు.

# వర్గీకరణ పేరుతో దళితులను మోసం చేస్తున్న భాజాపా

**పీలేరు, నవంబరు 10 ప్రభాతవార్త:**



మాలమహానాడు ఐక్య వేదిక శుక్రవారం ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 5 రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతుండగా బీజేపీ ప్రభుత్వం ఐదు రాష్ట్రాల్లో నిజంగా దళితుల అభివద్ధిపై చిత్త శుద్దిగాని ఉంటే ఐదు రాష్ట్రాల్లో దళితులను సీఎంగా ప్రకటించాలి ఏమాత్రం ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేకుండా దళితులంటే అంటరాని వారిగా అవహేహలనగా కులాల ఉచ్చులో చాలనీచంగా చూస్తున్న బాజాపా ప్రభుత్వం మనువాద పార్టీ, ఆర్ఎస్ఎస్ ముసుగులో విశ్వహిందూ పరిషత్ వ్యవస్థను పెట్టుబడి వ్యవస్థకు కొమ్ము కాస్తున్నటువంటి బాజాపా ప్రభుత్వం వర్గీకరణ పేరుతో దళితులను దగా చ బాజాపా నిజంగా మీకు దళితులపై చిత్త శుద్ది ఉంటే 1991లో ఉన్నటువంటి రిజర్వేషన్ శాతాన్ని పెంచాలన్నారు. సమావేశంలో రాయలసీమ రీజినల్ కన్వీనర్ రామాంజినేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు, రెడ్డెమ్మ, సుబ్రమణ్యం,నాగరాజు, రెడ్డెప్ప, వెంకటరమణ, రాజేంద్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# స్కిల్‌డెవలప్‌మెంట్ ద్వారా మహిళలకు జీవనోపాధి

**రైల్వేకోడూరు రూరల్, నవంబరు 10 ప్రభాతవార్త**

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని మహిళల కోసం స్కిల్‌డెవలప్‌మెంట్ ద్వారా మహిళలు ఎంతోమంది ఆదాయంతో బతుకుతున్నారని స్కిల్‌డెవలప్‌మెంట్ ఛైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డిలు, నిర్వాహకులు పార్థసారధి అన్నారు. రైల్వేకోడూరు మండలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో స్కిల్‌హబ్ గొప్పదని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్కిల్‌హబ్ ద్వారా ట్రైనింగ్ పొందిన మహిళలకు కొండూరు అజయ్‌రెడ్డి, పంజం సుకుమార్‌రెడ్డి, కె.బుడుగుంటపల్లె సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, బత్తిన గంగయ్యలు పత్రాలను అందజేశారు. ప్రతిఒక్క మహిళలకు ముఖ్యమంత్రి సహాయం ద్వారా ఇటువంటి పథకాలతో మరింత ఆదాయ వనరులను సంపాదించుకోవాలని అజయ్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డిలు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి రత్నమ్మ, నిర్వాహకులు పార్థసారధి, సూరి తదితరులు పాల్గొన్నారు.

# రాయల్ కాపునాడు జిల్లా అధ్యక్షుడిగా తోట కేదరినాథ్

**రాజంపేట అర్బన్, నవంబరు 10 ప్రభాతవార్త**

రాయల్ కాపునాడు అన్నమయ్య జిల్లా అధ్యక్షునిగా తోట కేదరినాథ్‌రాయల్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు జి.వీరాంజనేయులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు తనను జిల్లా అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర అధ్యక్షునికి కేదరినాథ్ కృతజ్ఞతలు తెలిపారు. కాపునాడు అభివృద్ధికి, విద్య, ఉద్యోగ రంగాల్లో సామాజికవర్గ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తారన్నారు. త్వరలోనే జిల్లావ్యాప్తంగా పర్యటించి మండల, అసెంబ్లి, పార్లమెంట్ సెగ్మెంట్‌లవారిగా కమిటీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాపుల ఐక్యత, సంక్షేమం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.

# బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జిగా రోశన్న

**బద్వేలు , నవంబర్10 ప్రభాతవార్త :**



బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గా బొజ్జా రోశన్నను పార్టీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు నియమించడం జరిగింది. ఈ మేరకు బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జిగా రోశన్నను ప్రతిపాదించడంతో పార్టీ అధిష్టానం ఆమోదం తెలిపిందన్నారు. అయితే తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసిన డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్‌కు సముచిత స్థానం కల్పించి తగు న్యాయం చేస్తామని అధిష్టానం తెలిపినట్లు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్‌లు తెలిపారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషిచేయాలని విజయమ్మ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలి

సీపీఐ ఆధ్వర్యంలో క్యాండిల్స్‌తో నిరసన

**పీలేరు, నవంబరు 10 ప్రభాతవార్త:**

ఆత్మరక్షణ పేరిట పాలస్తీనాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణ హోమాన్ని తక్షణమే ఆపాలని, కాల్పుల విరమణ అమలు చేయాలని గాజాలో చిన్నారులు , మహిళలకు రక్షణ కల్పించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, టీఎల్ వెంకటేష్ ముస్లీం మత పెద్దలు అల్లా ఉద్దీన్ డిమాండు చేశారు. పాలస్తీనాకు మద్దతుగా శుక్రవారం వామపక్షాల రాష్ట్ర సమితీ పిలుపు మేరకు పీలేరు అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో సాయంత్రం క్యాండిల్స్‌తో ముస్లీం మత పెద్దలతో కలిసి నిరసన తెలిపారు. యుద్ధం వద్దు ప్రపంచ శాంతిని నెలకొల్పాలని అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని నిరదించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాలస్తీనాకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. పాలస్తీనా గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న దాడులు కారణంగా మహిళలు, పసిపిల్లలు వేలాదిమంది ప్రాణాలును పోగొట్టుకున్నారని తెలిపారు. పాలస్తీనా ప్రజలపై యూదుల దురహంకారాన్ని ఇజ్రాయిల్ ప్రదర్శిస్తోందని నాయకులు దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, శ్రీనివాసులు, చిరంజీవి, ముస్లీం మతపెద్దలు కరీమ్, మహమ్మద్ బాషా, అడ్వకేట్ షౌకత్ అలీ, గడీబాషా, వెంకటరమణ, కష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# రౌద్రముఖి లఘు చిత్ర నిర్మాణం ప్రారంభం

**పీలేరు, నవంబరు 10 ప్రభాతవార్త:**



ఎస్ఎఫ్ సురేష్ ప్రొడక్షన్స్ బ్యానరులో రచయిత ఆనంద్ అందించిన స్క్రిప్టుతో సుహేల్ డీఓపీ దర్శకుడిగా రౌద్రముఖి లఘు చిత్ర నిర్మాణం ప్రారంభించినట్లు నిర్మాత సురేష్ తెలిపారు. శుక్రవారం పీలేరు కోటపల్లెలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో చిత్ర నిర్మాణానికి ముందు పూజా కార్యక్రమాలు జరిగాయి. మూఢ నమ్మకాలు ఎలాంటి దుష్పరిణామాలకు దారితీస్తాయి. అన్న బ్యాక్ డ్రాప్‌తో ఈ లఘు చిత్రం నిర్వహిస్తున్నట్లు దర్శక, నిర్మాతలు తెలిపారు. తలకోన , దేవరకొండ , పీలేరు పరిసర ప్రాంతాలలో రెండు షెడ్యూల్డ్ లో చిత్ర నిర్మాణం జరగనుందన్నారు. ఈలఘు చిత్రంలో ప్రధాన పాత్రల్లో ఆల్‌దిబెస్టు ఖాదర్‌బాష, సురేష్, మల్లి, బాబ్జాన్, రాజు, మహేష్, సాక్షి, నాజర్, ప్రభ, బాలనటి ఆరాధ్య, తరిగొండ రాధాకష్ణ తదితరులు ఉన్నారు.

# 14 నుంచి గ్రంధాలయ వారోత్సవాలు

**చిట్వేలి, నవంబరు 10 ప్రభాతవార్త**

56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా ఈనెల 14 నుంచి 20 వరకు చిట్వేలి గ్రందాలయశాఖ పరిధిలో వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చిట్వేలి గ్రంధ పాలకులు కె.శ్రీనివాసులు శుక్రవారం తెలియపరిచారు. 14న బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న ఉద్యమకారులకు నివాళులర్పించడం, 17న ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 18న ఉన్నత పాఠశాలలో చిత్రలేఖనం, ఎంపిపి పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహిస్తారని అన్నారు. 19న దిశ చట్టం, మహిళల సాధికారితపై చర్చ, 20న డిజిటల్ లైబ్రరీల వినియోగంపై ఓరియంటేషన్ తదుపరి విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, పాఠకులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని గ్రంధ పాలకులు శ్రీనివాసులు పిలుపునిచ్చారు.

# జిల్లాలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేయండి : కలెక్టర్



**రాయచోటి, నవంబరు 10, ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డిసెంబరు 15 నుంచి జనవరి 26 వరకు అన్నమయ్య జిల్లాలో నిర్వహించే ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయం నుంచి సీఎం కార్యాలయ ప్రధాన కార్యదర్శులు ముత్యాలరాజు మరియు ప్రద్యుమ్న పీఎస్‌లు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించనున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాల్సిన తీరుపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ ఫర్మన్ అహ్మద్ ఖాన్, రాయచోటి స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డి, డీఈఓ శ్రీరాం పురుషోత్తం, జీఎస్‌డబ్ల్యూఎస్ ఎస్ కోఆర్డినేటర్ మనోహర్‌రాజు, జిల్లా హెడ్ కోచ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శివపార్వతిలో ముందస్తు దీపావళి వేడుకలు

**పుల్లంపేట, నవంబరు 10 ప్రభాతవార్త**

స్థానిక మండల కేంద్రంలోని శ్రీ శివపార్వతి పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ సోము బాలాజిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజిబాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పూర్వం నరకాసురుడు ప్రజలను చిత్రహింసలను గురి చేస్తుంటే ఆయన భారినుంచి ప్రజలను రక్షించడానికి సత్యభామ రాక్షసుడిని వదించడం జరిగిందని అన్నారు. దీంతో ప్రజలు సంతోషంగా దీపావళి వేడుకలు జరుపుకోవడం జరుగుతుందని వివరించారు. టపాసులు కాల్చే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకుని దూరాన్ని పాటించాలని, దీపాలను వెలిగించే సమయంలో జాగ్రత్తగా ఉండాలని అంటూ ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, అకడమిక్ ఇన్‌చార్జి నిత్యానంద్ పాల్గొన్నారు.

# తంబళ్లపల్లె అభివృద్ధిలో నెంబర్ వన్

సామాజిక సాధికారయాత్ర విజయవంతం : మాజీ మంత్రి అనీల్‌కుమార్, ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డిలు

**ములకలచెరువు, నవంబర్ 10 ప్రభాతవార్త :**



అన్నమయ్యజిల్లాలో వైఎస్ఆర్ సిపి నిర్వహిస్తున్న సామాజిక సాధికార యాత్ర విజయవంతమై అశేష జనవాహనితో శుక్రవారం బస్సుయాత్ర సాగింది. మొదటగా తంబళ్ళపల్లె నుంచి ములకలచెరువు రైల్వేస్టేషన్‌వరకు భారీబైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్‌కు నివాళులర్పించి బయలుదేరిన బస్సుయాత్ర రైల్వే జంక్షన్ వద్ద బహిరంగ సభ వరకు చేరుకొంది. ఈ సభలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి మైనార్టీ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సభలో స్థానిక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లె అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని, మన ప్రభుత్వంలో ఏం అభివృద్ధి జరగలేదో చెప్పమంటే ప్రతిపక్షాలు కూడా ఆలోచించి మాట్లాడుతున్నారన్నారు. మేమందరం ఎమ్మెల్యేలుకాదని కార్యకర్తల్లో ఒకరు మాత్రమే అన్నారు. తంబళ్ళపల్లెకు ఏం కావాలని లేఖ ఇచ్చినా ముఖ్యమంత్రి జగన్ కాదనకుండా అడిగిన తక్షణమే మంజూరు చేసిన ఘనత జగన్‌కే చెల్లు అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను మరింత మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. చంద్రబాబు 2014లో ఎన్నికల హామీల్లో ఇచ్చిన మెనిఫెస్టును చించేశారని విమర్శించారు. సామాజికంగా ఎదగాలంటే జగనను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలనికోరారు. సభలో ప్రసంగిస్తున్న సమయంలో అంబులెన్స్ రాగా ప్రసంగాన్ని ఆపివేసి అంబులెన్స్‌కు దారి వదలాలంటూ చెప్పి ఆ తరువాత ప్రసంగాన్ని ప్రారంభించారు. చంద్రబాబు ఎన్ని మోసాలు చేసినా మీ కటుంబంలో జగనన్నతో మంచి చేసి ఉంటే మన పార్టీకి ఓటేయాలని సిఎం జగన్‌ను మళ్లీ అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని మంత్రి ఉషశ్రీ చరణ్ అన్నారు. మహిళలకు రాజకీయాల్లో అగ్రపీటం కల్పించన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. చంద్రబాబును స్థానిక ఎన్నికల్లో చిత్తూరు జిల్లా ప్రజలే తరిమి కొడుతారని బిసిలను గొర్రెలన్న వ్యక్తి చంద్రబాబు అంటూ మాజీ మంత్రి ఎమ్మెల్యే అనీల్‌కుమార్ తెలిపారు. 40ఏళ్ళ రాజకీయచరిత్రలో బిసిలకు చేసిందేమి లేదంటూ ఏద్దేవా చేవారు. అదే ముఖ్యమంత్రి జగనన్న బిసిలకు మేయర్‌పదవులు, మంత్రి పదవులు కట్టబెట్టారని తెలిపారు. టిడిపి ప్రజాప్రతినిధులు అపద్దాలతో మీ ఇంటికి వచ్చి ఓట్లు అడుగుతారని ఎవరూ వారి మాటలు నమ్మరాదని తెలిపారు. బాబుకు ఓటేసి మనం మళ్ళీ వెనక్కి వెళ్ళాల్సి వస్తుందన్నారు. అదే విధంగా ఇది ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ ప్రభుత్వమని మంత్రి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. పుట్టిన బిడ్డ నుంచి పండు ముసలి వరకు మన ప్రభుత్వం అండగా ఉంటోందని జయరామ్ పేర్కొన్నారు. పెత్తందారులపై మనమే జగనన్న సైనికలం అంటూ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో పేదలకు కనీసం ఇంగ్లీష్‌మీడియం చదువులు ఇవ్వాలన్న ఆలోచన కూడా చేయలేదని తెలిపారు. పేదోడి వైద్య, విద్యకు ఇంత ప్రాధాన్యత ఇచ్చిన జగనన్నను మళ్లీ గెలిపించుకోవాలని కోరారు. ఇది మా ప్రభుత్వం అన్న నాయకులను చూశాం కానీ ఇది మన ప్రబుత్వం అన్న జగనన్నను చూసి 175 స్థానాలకు 175 స్థానాలు సాదించగల సత్తా మనకు ఉందని వైకాపాకు ఓట్లు వేసి జగనన్నను గెలిపించుకోవాలని సభలో ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలతోపాటు మండలంలోని నాయకులు జిల్లా వైసిపి కార్యవర్గ సభ్యులు రవీంద్రారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మాధవరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూఏ వాలీబాల్ జట్టుకు ఎంపికైన శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు

రాయచోటి, నవంబరు 10, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంపు విద్యార్థి సయ్యద్ అహ్మద్ కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కాలేజీ కడప నందు నిర్వహించిన వాలీబాల్ క్రీడా ఎంపికల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జేఎన్‌టటీయూఏ వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యాడని ఆ కళాశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఈక్రాపింగ్ నమోదు చేయించుకున్న రైతులు

రామాపురం, నవంబరు 10, ప్రభాతవార్త:



రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలను ఈ క్రాపింగ్ చేయించుకున్న రైతులు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ల నుంచి ధ్రువీకరణ పత్రాన్ని తీసుకోవాలని అన్నమయ్య జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్ తెలిపారు. మండలంలోని నల్లగుట్టపల్లె రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలను ఈ క్రాపింగ్ నమోదు చేయించుకొని ఆర్‌బీకే సిబ్బంది నుంచి ధ్రువీకరణ పత్రం తీసుకోవాలన్నారు. ప్రతి ఆర్‌బీకేలో రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె పీడీ జయరాణి, మండల వ్యవసాయాధికారిని నాగమణి, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ పెద్దరెడ్డి ఆర్‌బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ఆపాస్ ముందు

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 10, ప్రభాతవార్త:



రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యల కోసం ఆపాస్ ఉపాధ్యాయ సంఘం ముందుంటుందని అన్నమయ్య జిల్లా మంద నరసింహులు పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో నూతన కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పట్ల సర్వీస్ పరమైన కార్యక్రమాల్లో కృషి చేస్తానని సాధ్యమైనంత వరకు ముందుకు వెళ్తామన్నారు. రాష్ట్ర శాఖ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగమల్లయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి ఎం.మల్లయ్య, జిల్లా నాయకులు నరసింహులు, బాలరాజు, సాయిచరణ్ యాదవ్, శ్రీనివాసులు, మనోహర్, రామాంజనేయులు, రాజా తదితరులు పాల్గొన్నారు.

# తిలక్‌నగర్‌లో 50 మంది ముస్లిం సోదరులు టీడీపీలోకి చేరిక

కడప వైద్యవిభాగం, నవంబరు 10, ప్రభాతవార్త:



నగర శివార్లలోని తిలక్‌నగర్‌లో టీడీపీ కడప ఇన్‌ఛార్జి మాధవిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన 50 మంది ముస్లిం సోదరులకు పార్టీ కండువాలు కప్పి టీడీపీలోకి టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, కడప టీడీపీ ఇన్‌ఛార్జి మాధవిరెడ్డిలు ఆహ్వానించారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ హయాంలో ముస్లిం మైనార్టీలకు న్యాయం జరిగిందన్నారు. దుల్హన్ స్కీం ఇచ్చి పేద ఆడబిడ్డలను ఆదుకున్న ప్రభుత్వం టీడీపీనే అని గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వం నిర్మించారనే ఒకే ఒక్క కారణంతో హజ్ భవన్‌ను శిథిలావస్థకు చేర్చారని వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించారు. వైసీపీ నాయకులు అరాచకాలు, మాఫియాలను ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తెదేపాను భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పాత కడప మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, జిలానీ బాషా, టీడీపీ కార్యకర్తలు, అభిమానులు, పెద్దఎత్తున పాల్గొన్నారు.

# మేలు జరిగి ఉంటే జగన్ను ఆశీర్వదించండి

దువ్వూరు, నవంబరు 10, ప్రభాతవార్త:



సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరిగి ఉంటే తిరిగి ఆశీర్వదించాలని మైదుకూరు వైకాపా సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం దువ్వూరు-2 సచివాలయం పరిధిలో రాష్ట్రానికి సీఎం జగన్ ఎందుకు కావాలో ఈ సందర్భంగా నాలుగున్న సంవత్సర కాలంలో సచివాలయం పరిధిలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. వాటిని స్క్రీన్ బోర్డ ద్వారా వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయం, వాలంటీరు వ్యవస్థను ఏర్పాటు సంక్షేమ పథకాలు ఎటువంటి అవినీతి లేకుండా నేరుగా వారి ఇంటికే అందించిన ఘనత సీఎందే అన్నారు. చంద్రబాబునాయుడు 2014 ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. 2019లో జగన్ ఇచ్చిన హామీలు 90% నెరవేర్చాన్నారు. అందువల్ల ప్రజలకు మేలు జరిగిందని తిరిగి జగన్ను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య, సర్పంచ్ చెండ్రాయుడు, మైదుకూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ దస్తగిరిలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయం

పోరుమామిళ్ల , నవంబర్9 ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా మారుస్తున్న జగనన్నే మళ్లీ ఆంధ్రరాష్ట్రానికి సీఎం కావాలని బద్వేలు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు సీఎం కావాలి అనే కార్యక్రమాన్ని రంగసముద్రం గ్రామ సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్‌రెడ్డి అధ్యక్షత న నిర్వహించారు. అనంతరం వాలంటీర్లకు, గృహసారథులకు అవసరమైన సామాగ్రిని అందించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలు మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసి సకల సదుపాయాలతో వైద్యవిద్యపై ఆయన చూపిస్తున్న తపన కోసం ఆంధ్రరాష్ట్రానికి జగన్ సీఎం కావాలని తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ సలహాదారులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ , వాలంటరీ వ్యవస్థ ద్వారా ప్రజల గడప వద్దకే అన్ని సదుపాయాలను తీసుకెళ్తున్న జగన్‌ను సీఎం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం మండల ఉపాధ్యక్షులు సి. బాష, జడ్పీటీసీ ముత్యాల ప్రసాద్‌లు మాట్లాడుతూ రంగసముద్ర అభివృద్ధికోసం ఇప్పటివరకు 35కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, అంతేకాకుండా రంగసముద్రం, కమ్మవారిపల్లె నరసింగ పల్లెలు కలుపుతూ ఒక రోడ్డు ను సైతం మమేకం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ రమణారెడ్డి, ఉప మండలాధ్యక్షులు రాజశేఖర్, ఎంపీటీసీలు కలవకూరి రమణ, మహబూబ్ పీరా, జల్లిం చంద్రుడు, రుద్రవరం ప్రసాద్, కన్వీనర్ రాధా, వైసీ పీ కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, వాలంటీర్లు, గృహ సారుదులు పాల్గొన్నారు.

# కాలభైరవ స్వామి ఆలయం అభివృద్ధికి రూ.50వేలు విరాళం

రాయచోటి రూరల్, నవంబరు 10, ప్రభాతవార్త:



రాయచోటి మండల పరిధిలోని యండపల్లి గ్రామం ముసలరెడ్డిగారిపల్లె సమీపంలో భైరవగుట్టపై వెలసిన ప్రాచీన కాలభైరవ స్వామి ఆలయ అభివృద్ధి కోసం యండపల్లి గ్రామం బుద్ధావాండ్లపల్లె హరిజనవాడకు చెందిన రొక్కం పెంచలయ్య అనే వ్యక్తి రూ.50వేలు విరాళం అందజేశారు. గత కొన్ని నెలలుగా మాజీ ఎంపీపీ పోలు వెంకట సుబ్బారెడ్డి ఆలయ పూజారి ధర్మారెడ్డిల ఆధ్వర్యంలో కాలభైరవ స్వామి ఆలయం జీర్ణోద్ధరణ పనులతో పాటు చుట్టుపక్కల అభివృద్ధి పనులు, కల్యాణ మండపం నిర్మాణం, భైరవగుట్టపల్లిపైకి వెళ్లేందుకు సిమెంటు రోడ్డు నిర్మాణం తదితర పనులను చేపడుతున్నారు. ఇందులో భాగంగానే ఆలయ అభివృద్ధి కోసం దాత రొక్కం పెంచలయ్య రూ.50వేలు విరాళాన్ని ఆలయ పూజారి ధర్మారెడ్డికి అందజేశారు.

# జగనన్న చేసిన అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

వై ఏపి నీడ్స్ జగన్‌లో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, నవంబర్ 10 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి వై ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాలగన్నరేళ్ళ పరిపాలనలో జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఆశీర్వదించాలంటూ ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని కొత్తపల్లె-3 సచివాలయం, శాస్త్రీవీధి సచివాలయం, రెండవ వార్డు వైఎస్ఆర్ నగర్ సచివాలయం వద్ద వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సచివాలయాల వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశా ల్లో ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా పార్టీలకు అతీతంగాఅర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరు చేశారన్నారు. ప్రజలకు మంచి చేసి ఉంటేనే మళ్ళీ జగనన్నను ఆశీర్వదించండి అంటూ తెలిపారు. చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి సచివాలయాల్లో డిస్‌ప్లే రూపంలో బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణంలో ప్రధా నంగా అభివృద్ధిలో వెనుకబడిన రెండవ వార్డులో కోట్లాది రుపాయలతో అభివృద్ధి పనులు చేయడంతో పాటు ప్రజలకు మౌళిక వసతులు కల్పించడం జరిగిందన్నా రు. రెండవ వార్డులో ఎమ్మెల్యే నవాజ్‌బాషాకు కౌన్సిలర్ ఆర్‌వి.శివారెడ్డి బాణసం చాపేల్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, కమీషనర్ ప్రమీల, కన్వీనర్ దండు కరుణాకర్‌రెడ్డి, మార్కెట్‌యా ర్డు ఛైర్మెన్ తట్టి శ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్లు ఆర్‌వి.శివారెడ్డి, మేస్త్రీ శ్రీనివాసు లు, రాజేష్, డిష్ రామక్రిష్ణారెడ్డి, బేవివెల్‌కం చంద్రశేఖర్, రామిశెట్టి శివయ్య, ఎస్‌వి.రమణ, నాయకులు రఫీ, రమేష్, కరీముల్లా, అధికారులు పాల్గొన్నారు.

# ప్లాంటిజెన్ క్షేత్ర పర్యటనలో ఆర్ట్స్ కళాశాల బోటనీ విద్యార్థులు

కడప, నవంబరు 10, ప్రభాతవార్త:



కడప ఆర్ట్స్ కళాశాల వృక్ష శాస్త్ర విభాగం వారు ఫైనల్ ఇయర్ బిఎస్సి విద్యార్థినీ విద్యార్థులకు పులివెందుల లోని ప్లాంటిజెన్ మొక్కల కణజాల వర్ధన సంస్థకు క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్రనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని భవిష్యత్తులో పరిశోధన వైపు అడుగులు వేయాలని పేర్కొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రమేష్ మాట్లాడుతూ వృక్ష శాస్త్ర విభాగం వారు బాటనీ విద్యార్థుల కోసం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించడంఅభినందనీయమని పేర్కొన్నారు. వృక్ష శాస్త్ర విభాగాధిపతి ఎం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాజెక్టు వర్క్ కంప్లీట్ చేయడానికి క్షేత్రస్థాయి పర్యటన ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి వృక్ష శాస్త్ర అధ్యాపకులు పి శివరామకృష్ణ తిలక్ విద్యాసాగర్ మరియు డాక్టర్ సురేష్ బాబు నేతృత్వం వహించారు.

# ప్రతి గడపలోను జగన్మోహన్‌రెడ్డి పథకాలే

ఎమ్మెల్యే చింతల

కలకడ, నవంబరు 10 ప్రభాతవార్త:



వైఎస్సార్ చేపట్టిన పథకాలతో ప్రతి ఇంటికి లబ్ది చేకూరిందని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం నడిమిచెర్లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలు ఇతర కులాల వారికి సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు.ప్రతి ఇంటికి అభివద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ప్రభుత్వం అని తెలియజేశారు. దేశ చరిత్రలో ఎవరు ప్రవేశపెట్టని అనేక సంక్షేమ పథకాలను కేవలం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారు. ప్రతిపక్షాలు కావాల్సిందిగా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాన్ని ప్రజలకు తీసుకెళ్తున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఈప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవిరవి కుమార్, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, బాబురెడ్డి పాల్గొన్నారు.

# చైతన్య సభను విజయం ఓర్వలేక ఆరోపణలు

ఏఎంసీ ఛైర్మన్ యల్లయ్య

పీలేరు, నవంబరు 10 ప్రభాతవార్త:



మూడు రోజుల క్రితం పీలేరు పట్టణంలో నిర్వహించిన వడ్డెర్ల చైతన్య సభ విజయవంతం కావడంతో ఓర్వలేకనే తెదేపా నాయకులు రామస్వామి లేని పోని ఆరోపణలు చేస్తున్నారని ఏఎంసీ ఛైర్మన్ యల్లయ్య, వేర్ హౌస్ కార్పోరేషన్ డైరెక్టర్ నాగరాజమ్మ అన్నారు. శుక్రవారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయం లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ లోనే వడ్డెర్లకు సముచిత స్థానం కల్పించారని తెలిపారు. గతంలో తెదేపా అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు వడ్డెర్లను ఓటు బ్యాంకుకు వాడుకుని వడ్డెర్ల సంక్షేమం విస్మరించారని పేర్కొన్నా రు. వడ్డెర్లు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా చైతన్యం చెందడానికి వడ్డె ర్ల సమస్యలు ఎంపీ, ఎమ్మెల్యేల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ధ్యే యంగా చైతన్య సభ పెట్టడం జరిగిందని రాజకీయ ప్రయోజనాల కోసం కాదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు శ్రీనివాసులు,రమణ పాల్గొన్నారు.

# రికార్డులను పరిశీలించిన పశు సంవ్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్

వీరబల్లి, నవంబర్10, ప్రభాతవార్త :

పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మాలకొండయ్య శుక్రవారం తీటిగుంటపల్లె పంచాయితీలోని కొత్తపల్లె పశువుల ఆసుపత్రిని తనిఖీ చేశారు. అంతేగాక సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం తాటిగుంటపల్లె పంచాయితీ సచివాలయంలో పశుసంవర్ధక శాఖకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బందికి సూచనలు, సలహాలు ఇవ్వడవమే కాకుండా సరైన రీతిలో రికార్డులను ఉంచాలన్నారు. తప్పులు లేకుండా జాగ్రత్తలు పాటించి రికార్డులను రాయాలన్నారు. ఈ కార్యక్రమములో అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్ రాజు, టెక్నికల్ డైరెక్టర్ నారే రవికుమార్, మండల డాక్టర్ నాగరాజు, గోపాలమిత్ర రవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇడుపులపాయ పోలీసుస్టేషన్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి



వేంపల్లె, నవంబర్ 10, ప్రభాతవార్త :

వేంపల్లె మండలంలోని ఇడుపులపాయలో రూ.1.75కోట్ల వ్యయంతో నిర్మించిన ఇడుపులపాయ ఆర్.కె.వ్యాలీ పోలీసుస్టేషన్‌ను, రూ.2.75కోట్లతో నిర్మించిన జమ్మలమడుగు పోలీసుస్టేషన్లలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం ఇడుపులపాయలో ప్రారంభించారు. అనంతరం అక్కడకు తనను కలిసేందుకు వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టి శాఖమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, జిల్లా కలెక్టరు వి.విజయ్‌రామరాజు,డిఐజీ సెంథిల్‌కుమార్, ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి, ఎంపీటీసీ గంగారత్నమ్మ, జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రి, ఇడుపులపాయ సర్పంచి నాగమ్మ, పోలీసులు పాల్గొన్నారు.

# జగన్‌తోనే సంక్షేమ పథకాలు కొనసాగింపు

వైనీడ్ జగన్ కార్యక్రమంలో చెవ్వు శ్రీనివాసులరెడ్డి

చిట్వేలి, నవంబరు 10 ప్రభాతవార్త



సంక్షేమ ఫలాలను అందరికి అందించడమే లక్ష్యంగా పరిపాలన గావిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ ఫలాలు కొనసాగింపు ఉంటుందని చిట్వేలి వైసిపి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి అన్నారు. శుక్రవారం 'వైనీడ్ జగన్ ఫర్ ఎపి' కార్యక్రమాన్ని పోలోపల్లె సచివాలయ పరిధిలో ప్రారంభించారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులందరికి నేరుగా సంక్షేమం చేకూరుస్తూ ప్రజా మన్ననలు పొందుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని, తిరిగి ముఖ్యమంత్రిని చేయడం మనందరి బాధ్యత అని మండల కన్వీనర్ పునరుద్ఘాటించారు. మహిళా సాధికారతకు జగన్ పెద్దపీట వేశారన్నారు. సంక్షేమం, అభివద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు వాటిని నమ్మరని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి పార్టీ జెండాను ఎగురవేసి సచివాలయ పరిధిలో పథకాల అర్హుల జాబితాను ఆవిష్కరించారు. వాలంటీర్ల పనితీరుతో గ్రామాల్లో ప్రతి ఇంటికి మంచి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో చిట్వేలి ఉపసర్పంచ్ చౌడవరం ఉమామహేశ్వర్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతన సవరణ చట్టం అడ్వైజరీ బోర్డు మెంబర్ మలిశెట్టి వెంకటరమణ, లింగం లక్ష్మీకర్, బసిరెడ్డి రమణారెడ్డి, నందలూరు భాస్కర్‌రెడ్డి, గులాంబాషా, మాలేమార్పురం సర్పంచ్ ఈశ్వరయ్య , సర్పం చ్ ప్రభాకర్‌యాదవ్, వల్లపు సుబ్బరాయుడు, పెంచలయ్య, లింగం పద్మాకర, సంగరాజు వెంకటసుబ్బమ్మ, సావిత్రమ్మ, సుధాకర్, మధుసూదన్‌రాజు, మాజీ సర్పంచ్ వెంకటసుబ్బయ్య, చంద్రశేఖర్‌రాజు, సుబ్రమణ్యం, పందేటి కృష్ణంరా జు, బూత్ కన్వీనర్‌లు, వాలంటీర్‌లు, గృహసారథులు, సంక్షేమ కన్వీనర్‌లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఉంటేనే ఆంధ్ర రాష్ట్రానికి మేలు

కొండూరు, పంజం, ధ్వజారెడ్డిలు

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 10 ప్రభాతవార్త



ఆంధ్రరాష్ట్రంలో జగనన్నే ఎందుకు కావాలి అంటే సంక్షేమం, ఆదరణతో పాటు సంక్షేమ పథకాలకు అందజేసిన ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొండూరు అజయ్‌రెడ్డి, పంజం, రామిరెడ్డి ధ్వజారెడ్డిలు అన్నారు. రాష్ట్రంలో జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అనంతరాజుపేటలో పంజం సుకుమార్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి పథకానికి అందరిని ఆకట్టుకునేవిధంగా పథకాలు అందజేశారని వారు అన్నారు. అనంతరాజుపేటలో ఇటీవల కాలంలో జనసేనకు మద్దతు ఇచ్చారనే పుకార్లతో షికార్లు చేశారని అనంతరాజుపేట గడ్డ వైసిపి అడ్డా అని పంజం అన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో పంజం సుకుమార్‌రెడ్డి, రామిరెడ్డి ధ్వజారెడ్డిలు నియోజకవర్గానికి విజయవంతంగా పని చేస్తున్నారని, వారి అభివృద్ధితోనే వైసిపి రైల్వేకోడూరు మండలంలో అత్యధిక మెజారిటితో ఓట్లు పడే అవకాశం ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి పాలెంకోట రత్నమ్మ, ఎంపిటిసి జనార్ధన్‌రాజు, హేమనవర్మ, మైనార్టీ నాయకులు సలాం, షఫి, వైసిపికి చెందిన అతిరథ మహారథులు పాల్గొన్నారు.

# పొన్నతోటలో ఏపీకి సీఎం ఎందుకు కావాలో కార్యక్రమం

జమ్మలమడుగు, నవంబరు 10, ప్రభాతవార్త:

ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఏపీకి జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని పొన్నతోట గ్రామంలో నిర్వహించారు. ఎంపీపీ హరిత మరియు జడ్పీటీసీ అశ్విని, సర్పంచ్ నారాయణ కలిసి వైసీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలకు సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వివరించి ఎంత మేరకు లబ్ధి చేకూరిందన్న వివరాలు వెల్లడించారు. తద్వారా మళ్లీ సీఎంగా జగన్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ, ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, వైసీపీ శ్రేణులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, గృహ సారథులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సీఎం జగన్ పాలన దేశానికే ఆదర్శం

– జేసీఎస్ మండల కన్వీనరు ఆర్.శ్రీనివాసులు



వేంపల్లె, నవంబర్ 10, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని జేసీఎస్ మండల కన్వీనరు, సర్పంచి ఆర్.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం వేంపల్లెలోని 3వ సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్.. ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని వైకాపా మండల కన్వీనరు కె.చంద్ర ఓబుళరెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. అలాగే సచివాలయ ఉద్యోగులు, లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులతో కలిసి సచివాలయ పరిధిలో ఆయా పథకాలతో లబ్ధిపొందిన వివరాలు, సంక్షేమాభివృద్ధికి సంబంధించిన బోర్డును ఆవిష్కరించారు. అభివృద్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నడూ వినని, చూడని విప్లవాత్మక పాలనలతో సీఎం జగన్ రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ప్రతి పౌరుడికి సంక్షేమ ఫలాలను అందజేశారన్నారు. అలాగే ఎలాంటి అవినీతికి తావివ్వకుండా సచివాలయ వాలంటీర్ల వ్యవస్థతో లబ్ధిదారుని ఇంటి ముంగిటకే ప్రభుత్వ పాలన అందిస్తున్న ఘనత సీఎం జగన్‌దే అన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సంక్షేమ ఫలాలు లబ్ధిపొందారని, తిరిగి జగనన్నే ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు.కార్యక్రమంలో ఎంపీటీసీలు మణిగోపాల్‌రెడ్డి, రాజ్‌కుమార్, వార్డు సభ్యుడు మోహన్‌పవార్, సచివాలయ కన్వీనరు బాబా ఫక్రుద్దీన్, గృహసారథులు రామ్మోహన్‌రెడ్డి, గంగరావు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పేదలకు సంక్షేమమే జగన్ ధ్యేయం



రాజంపేట అర్బన్, నవంబరు 10 ప్రభాతవార్త

సమాజంలోని పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి ఐఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని మందపల్లెలో రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా మందపల్లె సచివాలయం పరిధిలోని లబ్దిదారులకు కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకంటే ఎక్కువగా అన్నివర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైకాపా ప్రభుత్వందే అన్నారు. అందుకే ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకేపాటి మురళి, మండల కన్వీనర్ బొల్లినేని రామ్మోహన్‌నాయుడు, సచివాలయ కన్వీనర్ మందరం గంగిరెడ్డి, శేషమాంబపురం సర్పంచ్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ గున్యాపై అవగాహన సదస్సు

పోరుమామిళ్ల , నవంబర్9 ప్రభాతవార్త :

పోరుమామిళ్లలోని ఓఎల్ఎఫ్ పాఠశాల మరియు కళాశాల నందు శుక్రవారం చికెన్ గున్యాపై మలేరియా సబ్ యూనిట్ అధికారి తక్కోలు నరసింహారెడ్డి అవగాహన కల్పించారు. అలాగే విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, దోమల లార్వా, నియంత్రణ గురించి వివరించడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వాతావరణ దృష్ట్యా కాచి వడబోసిన నీటిని తాగాలని సూచించారు. ముఖ్యంగా దోమల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని, చిన్న దోమ కాటుకు పెద్ద నష్ట పరిహారం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. కావున పరిసరాల చుట్టూ నీటి నిల్వలు లేకుండా చేసుకుని, ఈ విషయాన్ని మీ తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు.అలాగే ప్రతి శుక్రవార డ్రైడే కార్యక్రమం నిర్వహించాలన్నారు.అనంతరం ఆరోగ్యసిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈకార్యకమ్రంలో ఓఎల్ఎఫ్ ప్రిన్సిపాల్ దిలీసీ, హెడ్ మిస్ట్రెస్ రాణి, విజయరాణి, హెల్త్ అసిస్టెంటు స్వామి రంగయ్య, వైద్య సిబ్బంది ప్రసన్న లక్ష్మి, వెంకటలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పీ స్వీటి, ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రోన్ సేవలద్వారా రైతులకు మరింత లాభం

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 10 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని ఓబనపల్లె రైతుభరోసా కేంద్రం నందు శుక్రవారం రైతుభరోసా కేంద్రాల ద్వారా ముఖ్యంగా వ్యవసాయ రైతులకు అనుగుణంగా ఉండే విధంగా డ్రోన్ సేవల ద్వారా మరింత రైతులు పొందవచ్చునని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. ఓబనపల్లె గ్రామంలో డ్రోన్ ద్వారా పలురకాల రైతు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని డ్రోన్‌ద్వారా పిచికారి మందులు చల్లడంతో రైతులకు మరింత ఆదాయం, కూలీల ద్వారా లబ్ది పొందవచ్చునని, గంట పనిని నిముషాల్లో చేసేవిధంగా ఈ డ్రోన్ పనిచేస్తున్నదని పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు కవిత, ఎఒ సుధాకర్, ఓబనపల్లె రైతులు వెంకటేశ్వర్లు, ప్రతాప్‌రెడ్డి, 3 మండలాలకు చెందిన వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషోద్ధారకుడు బ్రౌన్..

– తెలుగు విధ్వంసకుడు జగన్

– కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి

వేంపల్లె, నవంబర్ 10, ప్రభాతవార్త :



ఆంగ్లేయుడైన సిపి బ్రౌన్ తెలుగు భాష నేర్చుకుని నిఘంటువును రచించి, వేమన పద్యాలు సేకరించి తెలుగు భాషోద్ధాకుడయ్యాడని, తెలుగువాడైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలుగుభాష విధ్వంసకుడిగా తయారు కావడం దురదృష్టకరమని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. సర్ సి.పి.బ్రౌన్ 225వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి బ్రౌన్ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రౌన్ దొర ఈస్ట్ ఇండియా కంపెనీ తరపున భాత్‌లో అధికారిగా ఉంటూ తెలుగుభాష అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. అలాగే లండన్ విశ్వవిద్యాలయంలో తెలుగుభాష ప్రొఫెసర్‌గా పనిచేశారని తెలిపారు. అంతేకాకుండా ఆయన జ్ఞాపకార్థంగా కడపలో ఏర్పాటైన బ్రౌన్ గ్రంథాలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.6.87కోట్లు మంజూరు చేసినప్పటికీ 28 నెలలైనా నిధులు విడుదల కాకపోవడం శోచనీయం అన్నారు. ప్రపంచ దేశాల్లోని ఆయా రాష్ట్రాలు తమ మాతృభాషలను కాపాడుకుంటున్నాయని, జగన్ ప్రభుత్వం తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయడం చారిత్రక తప్పిదమని తులసిరెడ్డి పేర్కొన్నారు. బ్రౌన్ జయంతిని పురస్కరించుకుని గ్రంథాలయానికి నిధులు విడుదల చేయాలని, అలాగే పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

**– ముఖ్యమంత్రి వ్యాఖ్యలు హాస్యాస్పదం :**

దేశానికే ఆదర్శప్రాయంగా ఉండేలా పులివెందులను తీర్చిదిద్దుతున్నందుకు గర్వంగా ఉందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదమని తులసిరెడ్డి అన్నారు. వేంపల్లె-రాయచోటి ప్రధాన రోడ్డు మీద ప్రయాణిస్తే అప్పుడు తెలుస్తుంది ఆదర్శమా? అధ్వానమా అని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. పులివెందుల మట్కా, జూదం, బెట్టింగ్‌లకు, అరాచకాలకు, అసాంఘిక శక్తులకు ఆదర్శమని తులసిరెడ్డి అన్నారు. వేంపల్లె రోడ్లను మురుగునీటి కాలువలను పరిశీలిస్తే తన పాలనలో ఎంత అధ్వాన్నంగా ఉందో తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రహ్మణ్యం, ధ్రువకుమార్‌రెడ్డి, రామక్రిష్ణ, నరసింహారెడ్డి, అమర్‌నాథరెడ్డి, ఉత్తన్న, సుబ్బరాయుడు, గోపీ, వేమయ్య, బద్రి, వినయ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# యువ నేత ముక్కా సాయివికాస్‌రెడ్డి మానవత్వం

– అంధ వ్యక్తికి రూ.50వేలు ఆర్థిక సాయం

ఓబులవారిపల్లె, నవంబరు 10, ప్రభాతవార్త:



ఆపదలో ఉన్న వారికి నేనున్నా అంటూ అభయం ఇస్తూ మానవత్వానికి మారుపేరుగా నిలుస్తున్నారు యువ నేత ముక్కా సాయివికాస్‌రెడ్డి. రైల్వేకోడూరు నియోజకవర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా వెంటనే గుర్తు వచ్చే పేరు ముక్కా సాయివికాస్‌రెడ్డి. తన తండ్రి ముక్కా రూపానందరెడ్డి ట్రస్ట్ తరుపున నియోజకవర్గంలో ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన సాయి వికాస్ ప్రతి నిత్యం తన దగ్గరకు సాయం కోసం వచ్చే వవారికి కాదనకుండా లక్షల్లో సాయం చేస్తూ తన దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. తాజాగా శుక్రవారం అంధ వ్యక్తి మురళీ దీన స్థితిలో ఉండడంతో ఆయనకు రూ.50వేలు యువ నేత సాయివికాస్‌రెడ్డి సాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రతి నిత్యం నిస్సహాయులకు కొండంత నిలుస్తున్న యువనేత సాయివికాస్‌రెడ్డి మానవత్వానికి రైల్వేకోడూరు ప్రజలు హ్యాట్సాఫ్ చెబుతున్నారు. ఈ కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, మల్లు సుబ్బనారాయణరెడ్డి, నరసింహులు, తిరుపాల్, వహీద్ పాల్గొన్నారు.